Postal License No.VJ/220/2023-25

నేటి పత్రిక ప్రజా వార్త

NETI PATRIKA PRAJA VARTHA

తెలుగు వార పత్రిక

TELUGU ONLINE DIGITAL NEWS PORTAL & ONLINE CHANEL

Prajavatha-Online Telugu News

http://www.prajavartha.com

వీక్షించండి .. చదవండి... చెప్పండి...

విజయవాడ | తేదీ : 24-31 మే 2025 | సంపాదకులు : కొండూరి శ్రీనివాసరావు | సంపుటి: 04 | సంచిక : 50 | పేజీలు : 4 | రూ. 5.00

విభజన చట్టాన్ని సవరించి రాజధానిగా అమరావతిని గుర్తించమని అమిత్ షాను కోరాం

ఢిల్లీ పర్యటనలో ఏడుగురు కేంద్రమంత్రులతో భేటీ -నారా చంద్రబాబు నాయుడు

రాష్ట్రానికి ఆర్థిక సాయంపై కేంద్రం నుంచి సానుకూల స్పందన వచ్చిందన్న సీఎం



ఢిల్లీ, నేటి పత్రిక ప్రజావార్త: విభజన చట్టాన్ని సవరించి రాజధానిగా అమరావతిని గుర్తించమని అమిత్ షాను కోరామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. లేపాక్షి– ఓర్వకల్లు ప్రాంతంలో ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ పరిశ్రమలు స్థాపిస్తామని, రాష్ట్రానికి ఏరో స్పేస్ ప్రాజెక్టులు కేటాయించమని కేంద్రాన్ని కోరామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ అనుమతి రాగానే పోలవరం–బనకచర్ల పనులు ప్రారంభిస్తామని, 2027 నాటికి పోలవరం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. గత ప్రభుత్వం చేసిన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు పదేళ్ల సమయం పడుతుందని, రాష్ట్ర పునర్నిర్మాణ హామీని నిలబెట్టుకుంటామని అన్నారు. గత పాలకులు రూ.1.20 లక్షల కోట్ల బిల్లులు బకాయిలు పెట్టారన్నారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా శుక్రవారం ఏడుగురు కేంద్రమంత్రులను కలిసిన సీఎం చంద్రబాబు రాష్ట్రానికి ఆర్థికసాయంపై కేంద్రం సానుకూలంగా స్పందించిందని చెప్పారు. అనంతరం సీఎం మీడియాతో మాట్లాడారు.

గ్రీన్ ఎనర్జీ హబ్ గా ఏపీ... కేంద్ర పునరుత్పాదక ఇంధన శాఖామంత్రి ప్రహ్లాద్ జోషిని కలిశాను. ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీని తీసుకొచ్చాను. ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీలో భాగంగా 72 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ఉత్పత్తి చేయాలి. రూ.28,346 కోట్ల విలువైన గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఇవ్వాలని ప్రహ్లాద్ జోషిని కోరాము. గ్రీన్ ఎనర్జీ కారిడార్ నిర్మాణానికి ప్రహ్లాద్ జోషి సానుకూలంగా స్పందించారు . సూర్యఘర్ అమలుకు మద్దతు ఇవ్వాలని కేంద్రాన్ని కోరాము. సూర్యఘర్ కింద రాష్ట్రంలో 35 లక్షల కుటుంబాలకు సోలార్ రూఫ్ టాప్ సౌకర్యం కల్పించాలని కోరాము. సూర్యఘర్ కింద ప్రతి నియోజకవర్గంలో 10 వేల కుటుంబాలకు విద్యుత్ అందిస్తాము. కుసుమ్ కింద 2 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి కేంద్రం అనుమతి ఇచ్చింది. ఏపీ గ్రీన్ ఎనర్జీ హబ్ గా తయారవుతుంది. గ్రీన్ ఎనర్జీ ద్వారా 24 గంటలూ విద్యుత్ సరఫరా చేసేందుకు వీలవుతుంది.

ఏపీలో సైనిక కంటోన్మెంట్ ఏర్పాటు... రక్షణశాఖమంత్రి రాజ్ నాథ్ సింగ్ కలిశాను. ఆపరేషన్ సిందూర్ ను విజయవంతం చేసినందుకు అభినందనలు తెలిపాను. మన సైనికశక్తిని చూసి దేశం గర్వపడుతోంది. జగ్గయ్యపేట–డోలకొండ క్లస్టర్ లో 6 వేల ఎకరాలు అందుబాటులో ఉంది . ఈ క్లస్టర్ ను మిస్సైల్ అండ్ అమ్యూనేషన్ ప్రొటెక్షన్ కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరాము. స్పేస్ ఇండస్ట్రీకి సంబంధించి శ్రీహరికోట లాంచింగ్ ప్యాడ్ ఉంది. ఆ ఏరియాలో 2 వేల ఎకరాల్లో క్లస్టర్ ఏర్పాటు చేసి ప్రైవేటు శాటిలైట్ మ్యానుఫ్యాక్చరింగ్ లాంచింగ్ చేపడతాం. మరోవైపు లేపాక్షి–మడకశిర క్లస్టర్ లో మిలిటరీ అండ్ సివిల్ ఎయిర్ క్రాఫ్ట్, ఎలక్ట్రానికి తయారీ కేంద్రం ఏర్పాటు, విశాఖ–అనకాపల్లి క్లస్టర్ లో నేవల్ ఎక్స్ పరిమెంట్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, కర్నూలు, ఓర్వకల్లు క్లస్టర్ లో మిలిటరీ డ్రోన్లు, రొబోటిక్స్, అడ్వాన్స్ డిఫెన్స్ కాంపోనెట్స్ తయారీ చేయాలని కోరాము. అలాగే తిరుపతి ఐఐటీలో డీఆర్డీవో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ పెట్టాలని కోరగా, మా ప్రతిపాదనలకు రాజ్ నాథ్ సింగ్ సానుకూలంగా స్పందించారు. (తరువాయి.. 2 వ పేజీలో)

'పీఎం-జన్ మన్' ద్వారా మారుమూల గిరిజన ఆవాసాలకు రోడ్లు నిర్మిస్తున్నాము

-ఎన్డీఏ పాలిత రాష్ట్రాల సి.ఎం., డిప్యూటీ సి.ఎం.ల సమావేశంలో ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

ఢిల్లీ, నేటి పత్రిక ప్రజావార్త: 'హిమాలయ పర్వతాలు ఎలా తలవంచవో... ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సైతం ఎక్కడా తలవంచరు. ఆపరేషన్ సిందూర్ ద్వారా మన దేశ శక్తిసామర్థ్యాలను చాటిన ఘనత మన ప్రధానమంత్రి గారిదే' అని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిహో పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఆదివారం ఢిల్లీలో నిర్వహించిన ఎన్డీఏ పాలిత రాష్ట్రాల సి.ఎం., డిప్యూటీ సి.ఎం.ల సమావేశంలో ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ ప్రసంగిస్తూ "ప్రధాన మంత్రి నరేంద్ర మోడీహో ఎన్నడూ ఓట్లు వస్తాయా రావా అనేది ఆలోచన చేయలేదు. దేశ అభివృద్ధే లక్ష్యంగా కర్తవ్య నిర్వహణలో ఉన్నారు. ఇందుకు ప్రత్యక్ష తార్కాణం 'పి.ఎం – జన్ మన్' కార్యక్రమం. కేంద్ర ప్రభుత్వం నిధులు సమకూరుస్తున్న ఈ కార్యక్రమం ద్వారా పర్టీక్యులర్లీ వల్నరబుల్ ట్రైబల్ గ్రూప్స్ (పి.వి.టి.జి.) ఉండే ఆవాసాలకు రహదారి సౌకర్యం కల్పించగలుగుతున్నాము. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం విషయానికి వస్తే పి.ఎం.– జన్ మన్ ద్వారా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రూ.555.61 కోట్ల నిధులతో 612.72 కి.మీ. మేర రహదారులు నిర్మిస్తున్నాము. ఇవన్నీ పి.వి.టి.జి. ఆవాసాలను అనుసంధానించే రహదారులే. వీటి ద్వారా ఏడు జిల్లాల్లో 239 పి.వి.టి.జి. ఆవాసాలకు రహదారులు ఏర్పరచగలుగుతున్నాము.

ఓట్లు కోసం చూస్తే... 239 ఆవాసాలకు రహదారులు మూలంగా సుమారు 50 వేల మందికి రోడ్డు సౌకర్యం వస్తుంది. వారు మనకు ఓట్లు వేస్తారా లేదా అనే ఆలోచన ఎక్కడా చేయలేదు మన ప్రధాన మంత్రి. అదే మొత్తాన్ని ఓట్లు వస్తాయి అనే చోట వెచ్చించవచ్చు. ప్రతి ఒక్కరికీ, అన్ని ప్రాంతాలకు అభివృద్ధి ఫలాలు అందాలి అనే ఉద్దేశంతో నరేంద్ర మోడీ ముందడుగు వేస్తున్నారు. ఆ స్ఫూర్తితోనే ఎన్డీఏ పాలిత రాష్ట్రాలు ముందుకు వెళ్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్ర క్యాబినెట్ ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలియచేసింది. రిటైర్డ్ ఐ.ఏ.ఎస్. అధికారికి రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ మూడు నెలలపాటు రాష్ట్రంలో పర్యటించి రూపొందించిన నివేదికను అనుసరించి ఎస్సీ వర్గీకరణ చేపట్టాము. ఆపరేషన్ సిందూర్, అందుకు దారి తీసిన పరిస్థితులు చాలా క్లిష్టమైనవి. ఇటువంటి దశలో కూడా ప్రజల రక్షణతోపాటు వారి భవిష్యత్తు కోసం ప్రధానమంత్రి ఆలోచన చేశారు. కుల గణన చేపట్టడం అనేది ఎంతో అవసరం. దేశంలో ఉన్న కులాల పరిస్థితులు, వారి జీవనం, వృత్తులు, స్థితిగతులు తెలుస్తాయి. వారికి జీవనోపాధుల మెరుగుదలకు ఏ విధమైన చర్యలు చేపట్టాలి, ఏ పథకాలు తీసుకురావాలో పాలన వర్గాలకు ఒక స్పష్టత వస్తుంది" అన్నారు.

పర్యాటక, సాంస్కృతిక, సినిమా రంగాలపై మంత్రి కందుల దుర్గేశ్ కీలక వ్యాఖ్యలు

అమరావతి, నేటి పత్రిక ప్రజావార్త : రాష్ట్రంలో పర్యాటక, సాంస్కృతిక, సినిమా రంగాల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈ దిశగా స్పష్టమైన ప్రణాళికలతో ముందుకు సాగుతామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేశ్ తెలిపారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పలు కీలక విషయాలను వెల్లడించారు. రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు ఆకర్షించడంతో పాటు, స్థానికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచడమే లక్ష్యంగా పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు. "ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని కొత్త పుంతలు తొక్కిస్తాం. ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న సహజ సిద్ధమైన అందాలను, చారిత్రక ప్రదేశాలను ప్రపంచానికి పరిచయం చేస్తాం. ఇందుకోసం ప్రత్యేక టూరిజం సర్క్యూట్లను అభివృద్ధి చేస్తాం. ఆధ్యాత్మిక పర్యాటకం, సాగరతీర పర్యాటకం, అటవీ పర్యాటకం వంటి వివిధ విభాగాలపై ప్రత్యేక దృష్టి సారిస్తాం" అని వివరించారు. పర్యాటక ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు, ప్రైవేటు భాగస్వామ్యంతో కొత్త ప్రాజెక్టులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. తెలుగు సినిమా పరిశ్రమ అభివృద్ధికి, రాష్ట్రంలో సినిమా నిర్మాణ కార్యకలాపాలు పెంచేందుకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని మంత్రి దుర్గేశ్ హామీ ఇచ్చారు. "సినిమా షూటింగ్‌లకు అనుమతులు సులభతరం చేయడం, సింగిల్ విండో విధానాన్ని మరింత పటిష్టం చేయడం, అలాగే రాష్ట్రంలో ఫిల్మ్ సిటీ నిర్మాణానికి సంబంధించిన అవకాశాలను పరిశీలిస్తాం. తెలుగు సినిమా పరిశ్రమ మన రాష్ట్రానికి గర్వకారణం, దానికి తగిన ప్రోత్సాహం అందించడం మా బాధ్యత" అని ఆయన అన్నారు. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటంతో పాటు, కళాకారులను ప్రోత్సహించేందుకు కూడా ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని మంత్రి తెలిపారు. "మన కళలు, మన భాష, మన సంస్కృతి మన అస్తిత్వానికి ప్రతీకలు. వాటిని పరిరక్షించుకుంటూ భావితరాలకు అందించేందుకు కృషి చేస్తాం. కళాకారులకు తగిన గుర్తింపు, ఆర్థిక చేయూత అందించే దిశగా చర్యలు ఉంటాయి" అని దుర్గేశ్ పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఈ మూడు రంగాల్లో చేపట్టబోయే కార్యక్రమాల గురించి వివరిస్తూ పారదర్శకమైన పాలన అందిస్తామని, అన్ని వర్గాల ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి సాధిస్తామని మంత్రి కందుల దుర్గేశ్ ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు, నిపుణులు, పరిశ్రమ వర్గాల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించి, సమగ్ర అభివృద్ధికి బాటలు వేస్తామని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.

పేదరిక నిర్మూలన, వికసిత భారత్ నిర్మాణమే తమ ధ్యేయమని స్పష్టీకరణ

దహోద్, నేటి పత్రిక ప్రజావార్త: దేశ విభజన సమయం నుంచి పాకిస్థాన్ ఏకైక లక్ష్యం భారత్‌తో శత్రుత్వమేనని, అయితే భారతదేశం మాత్రం పేదరిక నిర్మూలన, దేశాభివృద్ధికే ప్రాధాన్యత ఇస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. గుజరాత్‌లోని దహోద్‌లో సోమవారం జరిగిన ఓ సభలో ఆయన మాట్లాడుతూ, పహల్గామ్ దాడి అనంతరం భారత సాయుధ బలగాలు చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయాన్ని గుర్తుచేస్తూ ఉగ్రవాదంపై తమ ప్రభుత్వ కఠిన వైఖరిని మరోసారి నొక్కిచెప్పారు. ఇదే పర్యటనలో భాగంగా రూ.24,000 కోట్ల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. "విభజన తర్వాత, కొత్తగా ఏర్పడిన దేశానికి (పాకిస్థాన్) ఒకే ఒక లక్ష్యం ఉంది... భారతదేశాన్ని ద్వేషించడం, మన పురోగతిని ఆపడానికి ప్రయత్నించడం. కానీ మనకు ఒకే ఒక లక్ష్యం ఉంది... ముందుకు సాగడం, పేదరికాన్ని నిర్మూలించడం, వికసిత భారత్‌ను నిర్మించడం" అని ప్రధాని మోదీ అన్నారు. "మన సాయుధ బలగాలు బలంగా ఉన్నప్పుడే నిజమైన అభివృద్ధి చెందిన భారతదేశం సాధ్యమవుతుంది. ఆర్థిక వ్యవస్థ కూడా పటిష్టంగా ఉండాలి. ఆ దిశగా మేం పూర్తి అంకితభావంతో, దృఢ నిశ్చయంతో నిరంతరం పనిచేస్తున్నాం" అని ఆయన తెలిపారు.

పహల్గామ్ ఘటనను ప్రస్తావిస్తూ, "మన సోదరీమణుల సిందూరాన్ని ఎవరైనా తుడిచివేయాలని చూస్తే, వారి అంతు చూస్తాం. అందుకే ఆపరేషన్ సిందూర్ కేవలం సైనిక చర్య మాత్రమే కాదు. ఇది మన భారతీయుల సంస్కృతి, మనోభావాలకు నిదర్శనం" అని మోదీ భావోద్వేగంతో ప్రసంగించారు. "మాతృభూమిని, మానవత్వాన్ని కాపాడేందుకు మా తపస్సు, త్యాగానికి ఈ ప్రాంతం నిదర్శనం. జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రవాదులు చేసిన దానికి భారత్ మౌనంగా ఉంటుందా? మోదీ మౌనంగా ఉంటాడా? ఆ ఉగ్రవాదులు 140 కోట్ల మంది భారతీయులను సవాలు చేశారు. అందుకే, దేశ ప్రజలు నాకు అప్పగించిన ప్రధాన సేవకుడి బాధ్యతను నేను నిర్వర్తించాను" అని ఆయన వివరించారు.

పహల్గామ్‌లో 26 మంది మృతికి కారణమైన భయానక ఘటనను గుర్తుచేసుకుంటూ, "పిల్లల ముందే తండ్రులను కాల్చి చంపారు (పహల్గామ్‌లో). ఆ చిత్రాలు చూస్తే రక్తం మరిగిపోతుంది. ఉగ్రవాదులు 140 కోట్ల మంది భారతీయులను సవాలు చేశారు, అందుకే మీరు నాకు ప్రధానమంత్రిగా ఇచ్చిన బాధ్యతను నిర్వర్తించాను... భద్రతా బలగాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చాను. మన వీరులు దశాబ్దాలుగా ప్రపంచం చూడని విధంగా పనిచేశారు... మేం తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను గుర్తించాం. వాటి ఉనికిని ధృవీకరించుకున్నాం. 22 నిమిషాల్లో వాళ్లను మట్టిలో కలిపేశాం" అని ప్రధాని మోదీ ఘాటుగా వ్యాఖ్యానించారు.

పాకిస్థానే కాల్పులు ఆపాలని అభ్యర్థించిందని వెల్లడి



డెస్క్, నేటి పత్రిక ప్రజావార్త : భారత్, పాకిస్థాన్ మధ్య జరిగిన కాల్పుల విరమణ ఒప్పందం విషయంలో అమెరికాకు ధన్యవాదాలు చెప్పాలా అనే ప్రశ్నకు భారత విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ సూటిగా సమాధానమిచ్చారు. ఈ ఘనత భారత సైనిక దళాలకే దక్కుతుందని, వారి చర్యల వల్లే పాకిస్థాన్ దిగివచ్చి "మేము కాల్పులు ఆపడానికి సిద్ధం" అని కాళ్ల బేరానికి వచ్చిందని ఆయన అన్నారు. జర్మనీకి చెందిన ప్రముఖ వార్తాపత్రిక 'ఫ్రాంక్‌ఫర్టర్ ఆల్గేమీన్ జైటుంగ్'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కాల్పుల విరమణకు ప్రపంచం అమెరికాకు కృతజ్ఞతలు చెప్పాలా అని అడిగిన ప్రశ్నకు జైశంకర్ బదులిస్తూ, "ఇరు దేశాల సైనిక కమాండర్ల మధ్య ప్రత్యక్ష సంప్రదింపుల ద్వారా కాల్పుల విరమణ అంగీకరించబడింది. దానికి ఒక రోజు ముందు, మేము పాకిస్థాన్ ప్రధాన వైమానిక స్థావరాలను, వాయు రక్షణ వ్యవస్థను సమర్థవంతంగా దెబ్బతీసి నిర్వీర్యం చేశాం. అలాంటప్పుడు, శత్రుత్వాల విరమణకు నేను ఎవరికి ధన్యవాదాలు చెప్పాలి? నేను భారత సైన్యానికి ధన్యవాదాలు చెబుతాను. ఎందుకంటే భారత సైనిక చర్య వల్లే పాకిస్థాన్ ఆపేసింది" అని వివరించారు. భారత్, పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణలో డోనాల్డ్ ట్రంప్ యంత్రాంగం తమ ఘనతను చాటుకోగా, ఇస్లామాబాద్ వాషింగ్టన్‌కు ధన్యవాదాలు తెలిపింది. అయితే, అమెరికా పాత్ర కేవలం ఆందోళన వ్యక్తం చేయడానికి మాత్రమే పరిమితమని న్యూఢిల్లీ స్పష్టం చేసింది. మరో ఇంటర్వ్యూలో జైశంకర్ మాట్లాడుతూ, అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తమను సంప్రదించారని, అయితే వారి పాత్ర ఆందోళన వ్యక్తం చేయడానికే పరిమితమైందని తెలిపారు. "మాతో మాట్లాడిన ప్రతి ఒక్కరికీ, కేవలం అమెరికాకే కాదు, అందరికీ మేము ఒక విషయం స్పష్టం చేశాం. పాకిస్థానీయులు పోరాటం ఆపాలనుకుంటే, వారు మాకు చెప్పాలి. మేము వారి నుంచి వినాలి. వారి జనరల్ మా జనరల్‌కు ఫోన్ చేసి చెప్పాలి. అదే జరిగింది" అని ఆయన అన్నారు. కాల్పుల విరమణ వల్ల సంఘర్షణకు ముందున్న పరిస్థితి పునరుద్ధరించబడిందా అన్న ప్రశ్నకు, "ఏప్రిల్‌లో కశ్మీర్‌లో మాపై చేసినటువంటి దాడులకు తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుందని ఉగ్రవాదులకు మేము స్పష్టమైన సంకేతం పంపాం. ఆ తర్వాత పాకిస్థాన్ సైన్యం కాల్పులు ప్రారంభించింది. మేము ఆత్మరక్షణ కోసం ఎదురు కాల్పులు జరిపాం. వారు హానికరం దిశగా వెళుతున్నారని పాకిస్థానీయులు అర్థం చేసుకున్న తర్వాత, మేము కాల్పులు ఆపగలిగాం. ఈ పరిస్థితి రెండు వారాలుగా మారలేదు, అదే ప్రస్తుత స్థితి" అని జైశంకర్ తెలిపారు. "భారత్, పాకిస్థాన్ మధ్య అణు సంఘర్షణకు ప్రపంచం ఎంత దూరంలో ఉంది?" అని కూడా జైశంకర్‌ను ప్రశ్నించారు. దానికి ఆయన స్పందిస్తూ, తాను ఆశ్చర్యపోయానని చెప్పారు. "మీ ప్రశ్న నన్ను నిజంగా ఆశ్చర్యపరిచింది. మేము ఉగ్రవాద స్థావరాలను మాత్రమే లక్ష్యంగా చేసుకున్నాం. అవి చాలా ఆచితూచి, జాగ్రత్తగా పరిశీలించిన తర్వాతే ముందుకు వెళ్లాం. ఉద్రిక్తతలు పెంచని విధంగానే భారత్ చర్యలను ప్రారంభించింది. ఆ తర్వాత, పాకిస్థాన్ సైన్యం మాపై కాల్పులు జరిపింది. మేము వారి వాయు రక్షణ వ్యవస్థలను నిర్వీర్యం చేయగలమని వారికి చూపించగలిగాం. అప్పుడు వారి అభ్యర్థన మేరకు కాల్పులు ఆగిపోయాయి. ఏ దశలోనూ అణు స్థాయికి చేరుకోలేదు" అని జైశంకర్ బదులిచ్చారు.

వికసిత్ భారత్ సాకారంతో స్వర్ణాంధ్రను సాధించేలా అడుగులు

ఢిల్లీ, నేటి పత్రిక ప్రజావార్త: స్వర్ణాంధ్ర విజన్ 2047 ద్వారా 2029 నాటికి రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయడమే లక్ష్యంగా ఉన్నామని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. పీ 4 ద్వారా ఈ లక్ష్యాన్ని చేరుకునేందుకు బలంగా సంకల్పించామని అన్నారు. వికసిత్ భారత్ 2047 సాకారంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముందుందని పేర్కొన్నారు. ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన జరిగిన నీతి ఆయోగ్ సమావేశంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సమావేశంలో వృద్ధిరేటు, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, రెండవ, మూడవ శ్రేణి నగరాల అభివృద్ధి వంటి వివిధ అంశాలపై చర్చించారు. 3వ స్థానానికి భారత ఆర్థిక వ్యవస్థ... భారతదేశం ఆర్థిక వ్యవస్థ గత పదేళ్లలో 10వ స్థానం నుంచి 4వ స్థానానికి చేరుకుందని, త్వరలోనే 3వ స్థానానికి వెళ్తుందని సీఎం చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. డిజిటల్ ఇండియా, జీఎస్టీ, స్టార్టప్ ఇండియా, పీఎం గతిశక్తి, జల జీవన్ మిషన్ వంటి జాతీయ సంస్కరణలు అభివృద్ధికి దోహదం చేశాయని వివరించారు. ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్మెంట్ సిస్టమ్ ద్వారా ప్రతి కుటుంబానికి అందుతున్న లబ్దిని ఏపీ ప్రభుత్వం డిజిటల్‌గా ట్రాక్ చేస్తోందన్నార. వన్ ఫ్యామిలీ%–% వన్ ఎంట్రప్రెన్యూర్ కార్యక్రమం ద్వారా నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాల పెంపునకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రతి కుటుంబం నుంచి పారిశ్రామికవేత్త వచ్చేలా పాలసీలు తీసుకొచ్చామని, 175 నియోజకవర్గాల్లో 175 %మీవీజు% పార్కులు, వన్ డిస్ట్రిక్ట్ వన్ పార్క్‌ను ప్రవేశపెడుతున్నామని సీఎం వివరించారు.

టెక్నాలజీ అభివృద్ధికి ఏపీ మార్గం... రాష్ట్రంలో టెక్నాలజీ అభివృద్ధి చేపడుతున్న కార్యక్రమాలను కూడా సీఎం చంద్రబాబు సమావేశంలో లేవనెత్తారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లులో డ్రోన్ సిటీ, అమరావతి రాజధానిలో క్వాంటమ్ వ్యాలీ, విశాఖపట్నంలో బయోమెడికల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్ ద్వారా టెక్నాలజీ ఆధారిత అభివృద్ధికి ఏపీ మార్గం వేస్తోందన్నారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా విశాఖపట్నంను అభివృద్ధి చేస్తున్నామని, విశాఖ మోడల్‌ను అమరావతి, తిరుపతి, కర్నూలుకు విస్తరించేలా కేంద్రం సహకరించాలని కోరారు. డిజిటల్ గవర్నన్స్‌లో గూగుల్ ఏఐ టెక్నాలజీ వినియోగిస్తున్నామన్నారు. ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ బెనిఫిట్ డిజిటల్ పాస్ బుక్ క్రియేట్ చేస్తున్నామని వివరించారు. టాటా ఇన్నొవేషన్ హబ్, ఎఐ ఆధారిత పాలన ద్వారా రాష్ట్రం స్టార్టప్‌లకు, ఉద్యోగ సృష్టికి మార్గదర్శకంగా మారిందని అభిప్రాయ పడ్డారు. సర్క్యులర్ ఎకానమీ, అభివృద్ధి వికేంద్రీకరణ, మిషన్ కర్మయోగి వంటి కార్యక్రమాల ద్వారా సమగ్రాభివృద్ధిని ఆంధ్రప్రదేశ్ సాధిస్తోందని అన్నారు.

జీడీపీ, పాపులేషన్ మేనేజ్మెంట్, టెక్నాలజీ చర్చ... రాష్ట్రాభివృద్ధికి ఉపకరించే మూడు కీలక అంశాలను గురించి సీఎం చంద్రబాబు సమావేశంలో ప్రస్తావించారు. పెట్టుబడులు, తయారీ, ఎగుమతులు, ఉద్యోగ సృష్టి వంటి అంశాలపై దృష్టి పెట్టి, పీపీపీ ప్రాజెక్టులకు కేంద్రం వయబిలిటీ గ్యాఫ్ ఫండింగ్ కు మద్దతుగా ఉండటం ద్వారా జీడీపీ వృద్ధికి దోహదపడుతుందని అన్నారు. అదేవిధంగా ప్రస్తుతం ప్రపంచంలోని అనేక దేశాలు జనాభా లేమి సమస్యతో ఇబ్బందులు పడుతున్నాయని, తద్వారా అభివృద్ధిపై ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. కానీ భారతదేశానికి ఉన్న జనాభా కలిసొచ్చే అంశమని అన్నారు. పాపులేషన్ మేనేజ్మెంట్ ద్వారా దేశంలో వృద్ధుల శాతాన్ని తగ్గించుకునే అవకాశం ఉందన్నారు. ఈ ఉద్దేశంతోనే స్థానిక ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన రద్దు, మాతృత్వ సెలవులు పెంపునకు ఏపీ ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. అదే విధంగా కృత్రిమ మేధ, క్వాంటమ్ కంప్యూటింగ్, డ్రోన్లు, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లు వినియోగంతో పాలనలో వేగం పెంచడమే కాకుండా, పౌర సేవలను విరివిగా అందించవచ్చని అన్నారు.

డిజిటల్ మౌలిక సదుపాయాలకు ఏపీ ఆదర్శం... స్వర్ణ ఆంధ్ర విజన్ 2047 ద్వారా ఆంధ్రప్రదేశ్ ఆవిష్కరణలు, డిజిటల్ మౌలిక సదుపాయాలు, స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలతో జాతీయ అభివృద్ధికి దోహద పడేలా ఆదర్శంగా నిలుస్తుందని సమావేశంలో సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 100 ఏళ్లు పూర్తి చేసుకునే నాటికి దేశ లక్ష్యాలకు అనుగుణంగా...మార్గదర్శకత్వం వహించేలా ఏపీ ముందుండి నడవడానికి సిద్ధంగా ఉందని పునరుద్ఘాటించారు. సంక్షోభ సమయంలో ధైర్యంగా నిలిచారు... ఏప్రిల్ 22న ఫహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో మరణించిన అమాయకులకు సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నివాళులు అర్పించారు, సాయుధ బలగాలు చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయవంతమైందని కొనియాడారు. యుద్ధ వాతావరణం నెలకొన్న సంక్షోభ సమయంలో ప్రధాని మోదీ ధైర్యంగా.. నాయకత్వం వహించారని సీఎం ప్రశంసించారు. చంద్రబాబు బ్లూ ప్రింట్‌పై పీఎం ప్రశంసలు.. నీతి ఆయోగ్ సమావేశంలో ఏపీ అభివృద్ధికి సంబంధించిన అంశాలను ప్రస్తావిస్తూ బ్లూ ప్రింట్ ద్వారా సీఎం చంద్రబాబు వివరించారు. దీనిపై ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించారు. ఇతర రాష్ట్రాలు కూడా ఆంధ్రప్రదేశ్ అమలు చేస్తున్న సంస్కరణలను అధ్యయనం చేయాలని, చంద్రబాబు రూపొందించిన ప్రణాళిక ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకంగా ఉంటుందని ప్రధాని మోదీ అన్నారు.

దేశీయ సౌర విద్యుత్ ఉత్పత్తిలో ఏపీకి పెద్దపీట: సీఎం చంద్రబాబు

అమరావతి, నేటి పత్రిక ప్రజావార్త : సౌర విద్యుత్ తయారీ రంగంలో ఆంధ్రప్రదేశ్ కీలక పాత్ర పోషిస్తోందని, భారత్ సౌర తయారీ కేంద్రంగా రాష్ట్రం ఎదుగుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. దేశం నిర్దేశించుకున్న హరిత లక్ష్యాలను చేరుకోవడంలో భాగంగా, స్థానికంగానే సౌర విద్యుత్ పరికరాల తయారీని ప్రోత్సహించడంపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. 2030 నాటికి 500 గిగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తిని సాధించాలనేది మన దేశపు సమున్నత లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా సౌర విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన అన్ని రకాల పరికరాలను దేశీయంగానే

కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌తో నా సమావేశం అద్భుతంగా సాగింది: ఏపీ సీఎం చంద్రబాబు

ఢిల్లీ, నేటి పత్రిక ప్రజావార్త : ఆంధ్రప్రదేశ్‌ను భారత రక్షణ, ఏరోస్పేస్ రంగాల భవిష్యత్తుకు ఒక మూలస్తంభంగా తీర్చిదిద్దే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలో, ఆయన నేడు ఢిల్లీలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సమావేశమయ్యారు. ఈ భేటీలో రాష్ట్ర సమగ్రాభివృద్ధి, ముఖ్యంగా రక్షణ రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా నిలిపేందుకు రూపొందించిన సమగ్ర ప్రణాళికపై ఇరువురు నేతలు విస్తృతంగా చర్చించారు. కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో జరిగిన సమావేశం అద్భుతంగా, ఫలవంతంగా సాగిందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. భారతదేశాన్ని రక్షణ రంగంలో స్వావలంబన దిశగా నడిపించే 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యానికి అనుగుణంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా రాష్ట్రంలో థీమాటిక్ డిఫెన్స్ హబ్‌ల ఏర్పాటు, డీఆర్‌డీఓ (రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ) అనుబంధ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ (ఉత్కృష్టతా కేంద్రాలు) స్థాపన వంటి ప్రతిపాదనలను కేంద్ర మంత్రి ముందు ఉంచినట్లు చంద్రబాబు వివరించారు. వీటితో పాటు, రాష్ట్రంలో వ్యూహాత్మక మౌలిక సదుపాయాల కల్పన, విధానపరమైన నూతన ఆవిష్కరణల ద్వారా రక్షణ, ఏరోస్పేస్ పరిశ్రమలకు ఆంధ్రప్రదేశ్‌ను ఒక ఆకర్షణీయ గమ్యస్థానంగా మార్చేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమర్పించిన ప్రతిపాదనలపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సానుకూలంగా స్పందించారని, రాష్ట్ర అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. కేంద్ర మంత్రి ప్రోత్సాహకరమైన స్పందన, మద్దతు పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశం ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతికి, ముఖ్యంగా యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు ఎంతగానో దోహదపడుతుందని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు.

రానున్న వర్షాకాలంలో డ్రోన్లు, యాప్ ల ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టాలి

కోవిడ్ పై ఆందోళన అనవసరం- జాగ్రత్త అవసరమన్న మంత్రి

కొద్ది రోజుల్లో రాష్ట్రంలో ప్రారంభంకానున్న వర్షాకాలంలో సంక్రమించే వ్యాధుల నివారణ కోసం సంబంధిత అన్ని శాఖల సమన్వయంతో సమర్ధవంతంగా కృషి చేయాలని ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారుల్ని ఆదేశించారు. అపరిశుభ్రత, కలుషిత నీరు మరియు దోమ కాటు ద్వారా కలిగే సీజనల్ వ్యాధుల వలన ప్రజల జీవన నాణ్యత, ఉత్పాదకతలు దెబ్బతింటున్న నేపథ్యంలో ఈ రానున్న వర్షాకాలంలో ఆయా వ్యాధులను అదుపు చేయడానికి అవసరమైన అన్ని చర్యలూ తీసుకోవాలని మంత్రి సూచించారు. వర్షాకాలపు వ్యాధులు,– కొన్ని చోట్ల వెల్లడవుతున్న కొవిడ్ సంక్రమణలకు సంబంధించి మంత్రి శుక్రవారం సాయంత్రం మంగళగిరి లోని ఎపిఐఐసి భవనంలో సంబంధిత ఉన్నతాధికారులతో రెండున్నర గంటలు సమీక్ష చేశారు.

ఆధునిక టెక్నాలజీతో దోమలపై యుద్ధం.. డ్రోన్లు, మస్కిటీర్ వంటి యాప్ లను వినియోగించుకుని రానున్న వర్షాకాలం, తదనంతరం దోమల వ్యాప్తిపై పటిష్టమైన చర్యలు చేపట్టాలని, ఈ దిశలో సత్ఫలితాలతో వ్యాధుల్ని అరికట్టవచ్చని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు. అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాలతో పాటు దోమలు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో డ్రోన్ల ద్వారా దోమల నిరోధక రసాయనాలను చిమ్మటంతో మంచి ఫలితాలుంటాయని అన్నారు. అదే విధంగా దోమల సాంద్రతను గుర్తించడానికి ఉపయోగపడే మస్కిటీర్ యాప్ ను కూడా వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు.

సమిష్టి పోరాటం అవసరం... అపరి శుభ్రత, నీటి కాలుష్యం, నీటి నిల్వ, డ్రైనేజీ వ్యవస్థ వైఫల్యం, బహిరంగ మల విసర్జన వలన సంక్రమించే వ్యాధులను అరికట్టడానికి ఆయా శాఖల స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుని మంచి ఫలితాల్ని సాధించేందుకు స్థానిక జిల్లా, క్షేత్ర స్థాయి అధికారులు కృషి చేయాలని మంత్రి సూచించారు. గత సంవత్సరాల డేటా ఆధారంగా ఈ సమస్యలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల(హాట్ స్పాట్స్) వివరాల్ని ఆయా శాఖల అధికారులకు తెలిపి తగు నివారణ చర్యలు చేపట్టేలా చూడాలని మంత్రి ఆదేశించారు. అవసరాల మేరకు బ్లీచింగ్ పౌడరు మరియు క్లోరిన్ ట్యాబ్లెట్లు అందుబాటులో ఉండేలా ఆయా శాఖలను అప్రమత్తం చేయాలని అన్నారు.

రియాక్టివ్ గా కాదు...ప్రొయాక్టివ్ గా ఉండాలి.. వ్యాధులొచ్చాక చూసుకుందాములే అన్న రియాక్టివ్ ధోరణితో కాక ఆయా వ్యాధుల నివారణ దిశగా మున్ముందు చర్యలతో సీజనల్ వ్యాధుల్ని అరికట్టే దిశగా ప్రొయాక్టివ్ దృక్పథంతో పైనుంచి కింది దాకా ప్రజారోగ్య శాఖ అధికారులు పనిచేయాలని, ఈ విషయంలో ఎటువంటి అలసత్వాన్నీ సహించమని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. జిల్లా స్థాయి అధికారులు తరచుగా క్షేత్ర పర్యటనలు చేసి సమస్యాత్మక ప్రాంతాల గుర్తింపు, నివారణ చర్యలపై దృష్టి పెట్టాలని అన్నారు.

కేసుల వివరాల్ని తక్కువ చేసి చూపొద్దు.. గత ప్రభుత్వ హయాంలో మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా వంటి వ్యాధులకు సంబంధించి వాస్తవ సమాచారాన్ని కప్పిపెట్టి ఆయా వ్యాధుల్ని నివారించడంలో సఫలీకృతమైనామని చెప్పుకునే ప్రయత్నం చేశారని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి అవాస్తవాలతో ఆయా వ్యాధులపై తగిన పోరాటం చేయలేమని, వాస్తవ నివేదికల ఆధారంగానే ప్రభావంతమైన చర్యలు చేపట్టగలమని...కనుక క్షేత్ర స్థాయి నుంచి ఆయా వ్యాధుల సంక్రమణపై వాస్తవ సమాచారాన్ని నివేదించాలని మంత్రి ఆదేశించారు

కరోనాపై ఆందోళన వద్దు-జాగ్రత్త చాలు.. రాష్ట్రంలో గురువారం నాడు విశాఖపట్నంలో ఒక కరోనా కేసు నిర్ధారణ జరిగిన నేపథ్యంలో మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ఈ విషయానికి సంబంధించిన పలు అంశాలపై శాఖ ఉన్నతాధికారులతో విస్తృతంగా చర్చించారు. మొదటి కరోనా కేసుకు గురైన వ్యక్తి కుటుంబంలోనే మరో వ్యక్తితో పాటు, చికిత్సనందించిన ప్రభుత్వ వైద్యునికి కరోనా సోకినట్లు మంత్రి వెల్లడించారు. ఇరుగు పొరుగు రాష్ట్రాలతో పోల్చుకుంటే మన రాష్ట్రంలో కరోనా విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.....అయితే ఈ విషయంలో ప్రజలు తగు జాగ్రత్తలు పాటించడం మంచిదని మంత్రి అన్నారు. ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం ఎటువంటి సలహాలు,సూచనలు చేయలేదని, పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నామని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తన వంతు బాధ్యతలో భాగంగా తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి అధికారులతో చర్చించారు. వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ సియస్ ఎం. టి. కృష్ణబాబు, కార్యదర్శి డాక్టర్ మంజుల, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ డి. వీరపాండియన్, సెకండరీ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ ఎ. సిరి డిఎంఇ డాక్టర్ నరసింహం, డిహెచ్ డాక్టర్ పద్మావతి తదితరులు సమీక్షా సమావేశం లో పాల్గొన్నారు.

కోకో రైతులను ఆదుకుంటాం..

ఏలూరు, నేటి పత్రిక ప్రజావార్త : రైతులకు ఎటువంటి ఇబ్బంది వచ్చినా దానిని పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి కె. అచ్చెన్నాయుడు అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థసారథితో కలిసి రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రికె. అచ్చెన్నాయుడు తో కలిసి పాత్రికేయుల సమావేశం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాటలైతే గత ప్రభుత్వంలో విపరీతంగా చెప్పారు. రూ.3 వేల కోట్ల రూపాయలు ధరల స్థిరీకరణ నిధి పెట్టామన్నారు. ఎంత ఖర్చు చేశారో చూస్తే సున్నా, ఒక్క పైసా కూడా గత ప్రభుత్వం ఖర్చు చేయలేదన్నారు. అందుకు సంబంధించి ఐదేళ్ళ రికార్డు మా దగ్గర ఉందని మంత్రి చెప్పారు. గత ఐదేళ్ళ రైతుకు ఎన్ని ఇబ్బందులు వచ్చిన గత ప్రభుత్వం పట్టించుకోలేదు కదా, కనీసం రైతులు, రైతు సంఘాలను ప్రభుత్వం కలవలేదన్నారు. రైతుల ఆశీర్వాదంతో కూటమి ప్రభుత్వం ఏర్పడిందన్నారు. అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే రూ.140 కోట్ల స్థిరీకరణ నిధి పెట్టి ఇప్పటికే రూ. 80 కోట్లు ఖర్చు చేశామన్నారు. రాష్ట్రంలో నాలుగైదు పంటలకు ధరల్లో ఇబ్బంది వచ్చిందని, ఆయినా ప్రభుత్వం మాకు సంబంధ లేదని ఊరుకోలేదన్నారు. ఆరు మాసాల నుంచి ముఖ్యమంత్రి గారు ప్రభుత్వం దానిపైనే దృష్టిపెట్టారన్నారు. మిర్చి పంటకి ఇబ్బందులు వస్తే మిర్చి పండించిన రైతుల సమస్యను పరిష్కరించేందుకు కేంద్రంతో మాట్లాడి పరిష్కరించామన్నారు. మళ్లీ ఈ మధ్య కాలంలో ఏలూరు జిల్లాలో కోకో రైతులకు ఇబ్బంది వచ్చిందని, అదే విధంగా ప్రకాశం జిల్లాలో (నల్లబర్లీ) పొగాకు రైతులకు ఇబ్బంది వచ్చిందని, అదే విధంగా మామిడి పండించిన రైతులకు ఇబ్బందులు వచ్చాయని, వీటిపై ముఖ్యమంత్రి గారు ప్రత్యేక దృష్టి పెట్టి కేబినెట్ సబ్ కమిటీ వేశారన్నారు. మీరు ఎప్పటికప్పుడు ఈ రాష్ట్రంలో ఏ పంటలు పండుతున్నాయి, ధరలు ఏ విధంగా ఉన్నాయి మీరు దగ్గరగా చూచి రైతుకు ఎక్కడా ఏ విధమైన ఇబ్బంది లేకుండా చూడమని ఆదేశించామన్నారు. గత రెండు మాసాల నుంచి జిల్లాలో కోకో మీదచాలా ఇబ్బందులు వచ్చాయన్నారు. మా ప్రిన్సిపల్ సెక్రటరీగారు, కమీషనర్ గారు పెట్టారు. అయినా కూడా సమస్య పరిష్కారం కాలేదని, రైతులు ఆంధోళన చెందుతున్నారని ఈ దృష్ట్యా ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు రైతుల దగ్గరకే వచ్చి సమావేశం నిర్వహించి సుమారు 3 గంటలు వారితో చర్చించామన్నారు. ఈ సంవత్సరానికి కోకో కొనుగోలుపై ఒక నిర్ణయం తీసుకున్నామని ఈ విషయంలో దాపరికం లేకుండా ఒక మధ్యస్థ ధర ఉండేలా కంపెనీలతో మాట్లాడటం జరిగిందన్నారు. కంపెనీల వారు రూ. 450/–కి కొనుగోలు చేస్తామని చెప్పినప్పటికీ మరో రూ.50/–లు ప్రభుత్వం భరించి సమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు. కోకో ను కిలో రూ.500/–లు కొనుగోలు చేయాలని ప్రస్తుతం రైతుల దగ్గర ఉన్న కోకో గింజలను అన్నింటిని కొనుగోలు చేయాలని స్పష్టం చేయడం జరిగిందన్నారు. చాలా స్పష్టంగా, గట్టిగా చెప్పాం రైతులకు ఎక్కువ ధర వచ్చేలా కంపెనీలతో మాట్లాడాలని సీఎం చెప్పారన్నారు. అంతర్జాతీయ మార్కెట్ లో చాక్లెట్ల తయారీ ఉత్పత్తులు తగ్గాయని దీని మూలంగా కూడా కొంత సమస్య ఏర్పడిందన్నారు. అయితే కంపెనీలను రేపటి నుంచి కోకో కూడా ఎన్ని టన్నులు ఉంటే అంతా కంపెనీలు కొంటాయని, కంపెనీలు ఇచ్చే ధరలకు అదనంగా ప్రభుత్వం కొంత భరిస్తుందన్నారు. భవిష్యత్తులో కోకోకి కూడా ఒక చట్టం తెచ్చే యోచనలో ఉన్నామని, అంతర్జాతీయ మార్కెట్ లో ఉన్న ధర వచ్చేలా చట్టం రూపొందిస్తున్నామన్నారు. కోకో పంట నాణ్యత విషయంలో రైతులకు శిక్షణ ఇచ్చే ప్రయత్నం చేస్తామన్నారు. ప్రకాశం జిల్లాలో కూడా రైతులు, కంపెనీలు, పొగాకు బోర్డును కూర్చో బెట్టి సమస్య పరిష్కరిస్తామన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మొత్తం నల్లబర్లి పొగాకు కొనాలని సీఎం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారన్నారు. వచ్చే ఏడాది నుంచి డిమాండ్ ఆధారంగా పంట వేసే విషయాన్ని ఆలోచించాలని చెప్పారు. రైతులు ఏ పంటకు ధర వస్తే అదే పంటను ఎక్కువగా వేస్తున్నారని, ఈ సందర్భంలో ధర పతనమైతే నష్టపోతున్నారన్నారు. ధరలు రాలేదని, కౌలు పెరిగిందని రైతులు ఎవరు అధైర్యపడవద్దని, ఆత్మహత్యలకు పాల్పడవద్దని మంత్రి హితవు పలికారు.

నగరంలో జోయాలుక్కాస్ షోరూమ్ పునఃప్రారంభం



విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త : నగరంలోని బందర్ రోడ్డులోని జోయాలుక్కాస్ షోరూం పునః ప్రారంభంతో పాటు బ్రిలియన్స్ డైమండ్ జ్యుయలరీ షోరూం ప్రారంభించారు. శుక్రవారం బందరురోడ్డులోని జోయాలుక్కాస్ షోరూంను రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుల నమ్మకాన్ని పొందడంతో పాటు సరికొత్త మోడల్సును అందిస్తున్న జోయాలుక్కాస్ షోరూం నిర్వాహకులు అభినందనీయులన్నారు. నగరంలో వరల్డ్ ఫేవరేట్ జోయాలుక్కాస్ షోరూమ్ను ఆధునికీకరించి మూడు అంతస్తుల్లో పునః ప్రారంభించడం సంతోషంగా వుందన్నారు.

ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర్‌బాబు విచ్చేసి నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. 'ద బ్రిలియన్స్ డైమండ్ జ్యుయలరీ షోరూం'ను మా వినియోగదారులు సందర్శించి నమ్మకంతో కూడిన ఆభరణాలను పలురకాల డిజైన్లలో అందుబాటుధరలో ఆఫర్లతో అందజేస్తున్నామని ఈ సంబరాలలో ప్రతిఒక్కరు పాల్గొని షోరూం సందర్శన వలన కలిగిన అనుభూతిని ఆస్వాదించి మా యొక్క బంగారు, డైమండ్ ఆభరణాలను కొనుగోలు చేయాలని జాయ్ అలుక్కాస్, జోయాలుక్కాస్ గ్రూప్ చైర్మన్ కోరారు. జోయాలుక్కాస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆంథోని జాస్ మాట్లాడుతూ తమ సంస్థ అత్యుత్తమ శ్రేణి అద్భుతమైన కలెక్షన్లను వినియోగదారులకు అందిస్తుందని, ప్రారంభ సందర్భంగా రూ.లక్షకు పైగా విలువైన డైమండ్ జ్యుయలరీ కొనుగోళ్లపై ఖచ్చితమైన బహుమతితో పాటు, 1గ్రాం గోల్డ్ కాయిన్ అందిస్తున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ది బ్రిలియన్స్ డైమండ్ జ్యూవెలరీ షో జూన్ 8వ తేదీ వరకు తమ షోరూమ్‌లో జరుగుతుందని చెప్పారు.

అనంతరం షోరూం అవరణలో మోడల్స్ బంగారు, డైమండ్ ఆభరణాలు ధరించి క్యాట్ వాక్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ రిటైల్ డీజీఎం రాజేష్ కృష్ణన్, మార్కెటింగ్ డీజీఎం అనీష్, రీజనల్ మేనేజర్ రాజేష్, సిబ్బంది, భారీ సంఖ్యలో కొనుగోలుదారులు తదితరులు పాల్గొన్నారు.

సినిమా హాళ్లు బంద్ పై విచారణ చేపట్టాలి...

అమరావతి, నేటి పత్రిక ప్రజావార్త : జూన్ 1వ తేదీ నుంచి సినిమా హాళ్లు బంద్ చేయాలని ఎగ్జిబిటర్లు నిర్ణయం తీసుకున్నారనే విషయంపై విచారణ చేపట్టాలని, ఈ నిర్ణయం వెనుక ఎవరు ఉన్నారో తెలుసుకోవాలని హోం శాఖ ముఖ్య కార్యదర్శికి దిశానిర్దేశం చేసిన రాష్ట్ర సినిమాటోగ్రఫీ, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్. హరిహర వీరమల్లు సినిమా విడుదలకు ముందు థియేటర్లు మూసి వేయాలని ఆ నలుగురు ఒత్తిడి చేస్తున్నారనే వార్తలు వచ్చాయి. ఈ క్రమంలో సినిమాటోగ్రఫీ, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పందించి హోం శాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్‌తో మాట్లాడారు. ఈ పరిణామంతోపాటు ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లు ఒక కార్టెల్‌గా ఏర్పడి అవాంఛనీయ నిర్ణయాలు తీసుకోవడం గురించీ విచారణ చేయాలని దుర్గేష్ స్పష్టం చేశారు. సినిమా హాల్స్ మూసివేత మూలంగా ఎన్ని సినిమాలు ప్రభావితం అవుతాయి, ఎంత ట్యాక్స్ రెవెన్యూకి విఘాతం కలుగుతుంది అనే కోణంలోనూ వివరాలు సేకరించబోతున్నారు

మాకు అర్థం కాలేదనుకున్నారా?: సజ్జల భార్గవరెడ్డిపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం

ఢిల్లీ, నేటి పత్రిక ప్రజావార్త : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా విభాగానికి గతంలో కన్వీనర్‌గా వ్యవహరించిన సజ్జల భార్గవరెడ్డికి దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన పోస్టులు పెట్టారన్న ఆరోపణలకు సంబంధించిన కేసులో ఆయన దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. ఢిల్లీలో ఈ కేసుకు సంబంధించిన విచారణ సందర్భంగా, సజ్జల భార్గవరెడ్డికి ముందస్తు బెయిల్ మంజూరు చేయడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. అయితే, ఆయన అరెస్టు కాకుండా రెండు వారాల పాటు మధ్యంతర ఉపశమనం కల్పించింది. ఈ రెండు వారాల వ్యవధిలోగా సంబంధిత ట్రయల్ కోర్టును ఆశ్రయించాలని సుప్రీంకోర్టు సూచించింది. ఈ కేసు విచారణ సందర్భంగా జస్టిస్ పంకజ్ మిత్తల్, జస్టిస్ ఎస్వీఎన్ భట్టిలతో కూడిన ధర్మాసనం సజ్జల భార్గవరెడ్డి తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆయన పెట్టిన సోషల్ మీడియా పోస్టుల విషయంలో తీవ్ర అభ్యంతరాలను నమోదు చేసింది. "మీరు సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులు మాకు అర్థం కాలేదని భావిస్తున్నారా? ఏ ఉద్దేశంతో ఆ పోస్టులు పెట్టారో మేము గ్రహించలేమని అనుకుంటున్నారా? ఆ పోస్టులు సహించరాని విధంగా ఉన్నాయి" అని ధర్మాసనం ఘాటుగా వ్యాఖ్యానించింది. తప్పు ఎవరు చేసినా అది తప్పేనని, అలాంటి చర్యలను వ్యవస్థ ఎట్టిపరిస్థితుల్లోనూ క్షమించదని, తప్పకుండా శిక్షిస్తుందని స్పష్టం చేసింది. "సోషల్ మీడియాను దుర్వినియోగం చేసే కేసుల్లో అంత తేలిగ్గా బెయిల్ లభిస్తుందని ఆశించవద్దు. ఒకవేళ అలా బెయిల్ వస్తే ప్రతి ఒక్కరూ తమ ఇష్టానుసారం ప్రవర్తిస్తారు" అని సుప్రీంకోర్టు తీవ్ర స్వరంతో హెచ్చరించినట్లు సమాచారం. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియా వినియోగంపై బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతున్నాయి.

విశాఖలో మళ్లీ కరోనా అలజడి.. యువతికి పాజిటివ్



విశాఖపట్నం, నేటి పత్రిక ప్రజావార్త : విశాఖపట్నంలో కరోనా వైరస్ కేసు నమోదైంది. నగరంలోని మద్దిలపాలెం ప్రాంతానికి చెందిన 23 ఏళ్ల యువతికి కొవిడ్ పాజిటివ్‌గా నిర్ధారణ అయినట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉండటంతో ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు. సదరు యువతి నాలుగు రోజుల క్రితం జ్వరంతో బాధపడుతూ నగరంలోని ఒక కార్పొరేట్ ఆసుపత్రిలో చేరింది. వైద్యులు అనుమానంతో కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా, ఆమెకు పాజిటివ్‌గా తేలింది. ఈ ఫలితాన్ని మరింత ధ్రువీకరించుకోవడం కోసం, నమూనాను విశాఖ కేజీహెచ్‌లోని వైరాలజీ ల్యాబ్‌కు పంపించారు. అక్కడి పరీక్షల్లోనూ కరోనా పాజిటివ్‌గానే నిర్ధారణ అయింది. ఈ విషయాన్ని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ ధ్రువీకరించారు. యువతి ఆరోగ్యం నిలకడగా ఉండటంతో గురువారం సాయంత్రం ఆమెను ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేసినట్లు వెల్లడించారు. బాధితురాలు ఇటీవలి కాలంలో ఎక్కడికీ ప్రయాణం చేయలేదని ఆమె కుటుంబ సభ్యులు తెలిపినట్లు కమిషనర్ పేర్కొన్నారు. అయినప్పటికీ, ముందు జాగ్రత్త చర్యగా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు.

ప్రజలకు ఆరోగ్య శాఖ సూచన.. కరోనా వైరస్ వ్యాప్తి చెందకుండా ఉండేందుకు ప్రజలు కొన్ని ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని వైద్య, ఆరోగ్య శాఖ కోరింది.

(1) జ్వరం, దగ్గు, జలుబు, గొంతునొప్పి వంటి లక్షణాలు కనిపిస్తే, వెంటనే ఇంట్లోనే వేరుగా (ఐసోలేషన్‌లో) ఉండాలి. (2) వైద్యుల సలహాలు, సూచనలను అనుసరించి మాత్రమే మందులు వాడాలి.(3) ప్రయాణాలు చేసేటప్పుడు, జన సమూహాల్లో ఉన్నప్పుడు తప్పనిసరిగా మాస్కులు ధరించాలి. (4) కొవిడ్ కేసులు ఎక్కువగా నమోదవుతున్న ప్రాంతాల నుంచి వచ్చిన వారు, ఏవైనా అనుమానిత లక్షణాలు కనిపిస్తే వెంటనే కొవిడ్ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలి.(5) తరచూ సబ్బుతో లేదా శానిటైజర్‌తో చేతులను శుభ్రం చేసుకోవాలి.

టీటీడీ 'డయల్ యువర్ ఈవో' మే 24న.. భక్తులు నేరుగా ఈవోతో మాట్లాడే అవకాశం

తిరుమల, నేటి పత్రిక ప్రజావార్త : తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) భక్తులతో నేరుగా మాట్లాడేందుకు మరోమారు వేదికను సిద్ధం చేసింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులు తమ అభిప్రాయాలను, సలహాలను, సమస్యలను నేరుగా టీటీడీ కార్యనిర్వహణాధికారి (ఈవో) దృష్టికి తీసుకువచ్చేందుకు వీలుగా ఏర్పాటు చేసిన 'డయల్ యువర్ ఈవో' కార్యక్రమం మే 24, 2025న జరగనుంది. ఈ కార్యక్రమం మే 24వ తేదీ, శనివారం ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో నిర్వహిస్తారు. టీటీడీ ఈవో జె. శ్యామలరావు ఈ కార్యక్రమంలో స్వయంగా పాల్గొని, భక్తుల నుండి ఫోన్ ద్వారా అందే సూచనలను, అభిప్రాయాలను స్వీకరిస్తారు. టీటీడీ సేవలు, యాత్రికుల సౌకర్యాలు, ఇతర నిర్వహణాపరమైన అంశాలపై భక్తులు తమ అమూల్యమైన సలహాలను ఈవోకు నేరుగా తెలియజేయవచ్చు. ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన భక్తులు 0877–2263261 అనే టెలిఫోన్ నంబర్‌కు డయల్ చేసి తమ అభిప్రాయాలను పంచుకోవచ్చు. ఈ 'డయల్ యువర్ ఈవో' కార్యక్రమాన్ని శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ (ఎస్వీబీసీ) ప్రత్యక్ష ప్రసారం చేయనుంది. దీని ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులు కార్యక్రమాన్ని వీక్షించడంతో పాటు, తమ సూచనలను తెలియజేసేందుకు వీలు కలుగుతుందని టీటీడీ ముఖ్య ప్రజా సంబంధాల అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

లిక్కర్ స్కామ్ లో జగన్ జైలుకు వెళ్లడం ఖాయం: ఆదినారాయణరెడ్డి

అమరావతి, నేటి పత్రిక ప్రజావార్త : ఆంధ్రప్రదేశ్‌లో తీవ్ర దుమారం రేపుతున్న లిక్కర్ స్కాం కేసులో మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి జైలుకు వెళ్లడం ఖాయమని ప్రభుత్వ విప్, బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపైనా, లిక్కర్ స్కాం ఆరోపణలపైనా జగన్ చేస్తున్న వ్యాఖ్యలు విడ్డూరంగా ఉన్నాయని ఆయన అన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో చేసిన అప్పులే ప్రస్తుత రాష్ట్ర ఆర్థిక దుస్థితికి అద్దం పడుతున్నాయని ఆదినారాయణ రెడ్డి విమర్శించారు. అయినప్పటికీ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో అభివృద్ధి పనులను కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున చేపట్టిందని ఆయన తెలిపారు. లిక్కర్ స్కాం కేసులో జగన్ జైలుకు వెళ్లడం, చిప్పకూడు తినడం తప్పదని ఆదినారాయణ రెడ్డి వ్యాఖ్యానించారు. వైసీపీ భవిష్యత్తులో కనుమరుగయ్యే పరిస్థితి వస్తుందని ఆయన జోస్యం చెప్పారు. ఇదే కేసులో కడప ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి కూడా జైలుకు వెళ్లడం ఖాయమని పేర్కొన్నారు. జైలుకు వెళ్లాల్సి వస్తుందనే భయంతోనే జగన్ రోజూ మీడియా ముందుకు వచ్చి మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని ఆదినారాయణ రెడ్డి ఎద్దేవా చేశారు. కాగా, లిక్కర్ స్కాం ఆరోపణలపై మాజీ ముఖ్యమంత్రి జగన్ ఇటీవల స్పందించిన విషయం తెలిసిందే. లిక్కర్ స్కాం పేరిట ప్రభుత్వం బేతాళ కథలు చెబుతోందని, అక్రమ కేసులు బనాయించి, అరెస్టులతో కక్ష సాధింపు రాజకీయాలకు పాల్పడుతోందని ఆయన మండిపడ్డారు. విద్యుత్ నుంచి ఇసుక వరకు ప్రతీ విషయంలోనూ

రోహిణి కార్తే ప్రారంభం..

డెస్క్, నేటి పత్రిక ప్రజావార్త : నేటి నుండి రోహిణి కార్తే ప్రారంభం..రోహిణి కార్తె అంటే ఏంటీ..!? ఎండలు ఎందుకు ఎక్కువగా ఉంటాయి ? రోహిణి కార్తే వచ్చింది అంటే వామ్మో రోహిణి కార్తెలో ఎండలకు రోళ్ళు పగిలే ఎండలు ఉంటాయి అనే నానుడి మనలో మెదలాడుతూ ఉంటుంది. నిజమే మరి ఈ నాలుగు నెలల ఎండాకాలంలో ఎండలు తోలి రోజులలో కొద్ది కొద్దికగా ఉగాది నుండి తాపం పెరుగుతుంది. దిన దిన ప్రవర్ధనమానంగా సూర్య భగవానుడు తన ప్రతాపాన్ని మనకు చూపిస్తాడు.మాములుగా ఉండే ఎండల వేడినే తట్టుకోలేమంటే ఎండాకాలంలో చివరి కార్తె అయిన రోహిణిలో ఎండలు దద్దరిల్లుతాయి. మరి ఈ సంవత్సరం రోహిణి కార్తె ఏలా ఉంటుందో గమనిద్దాం. తేదీ. ఈ సంవత్సరం రోహిణి కార్తే మే 25 న ప్రారంభమై జూన్ 8 వరకు రోహిణి కార్తె ఉంటుంది.రోహిణి కార్తె ఫలితంగా ఈ పక్షం రోజులు అధిక వేడి గాలులు , ఎండ తీవ్రతలు , అగ్ని ప్రమాదాలు , ఉక్కపోతలు ఉంటాయి. ఎండ తీవ్రతకు శరీరం అలసిపోతుంది. కావునా ఆరోగ్య రీత్య తగు శ్రద్దలు తీసుకోవాలి. ఎక్కువ మట్టికుండ నీళ్ళు త్రాగడం ,మజ్జిగా , పండ్ల రసాలు , కొబ్బరినీళ్ళు , నిమ్మరసం , రాగి జావ , ఫలుదా లాంటివిఎక్కువగా త్రాగడం వలన ఆరోగ్యానికి అనుకూలంగా ఉంటుంది కొంత ఉపశమనం లభిస్తుంది.– మసాలాకు సంబంధించిన ఆహార పదార్ధాలు , వేపుళ్ళు , పచ్చళ్ళు , ఎక్కువ ఆయిల్ ఫుడ్ కలిగిన ఆహార పదార్ధాలు తినకూడదు.నీళ్ళ సౌకర్యం ఉన్నవారు తప్పకుండా రెండు పూటల స్నానం చేయండి. అన్నిరకాల వయస్సు వారు ఎక్కువ కాటన్ దుస్తులు వాడండి , తెల్లని రంగు కల్గినవి , తేలిక రంగులు గల కాటన్ బట్టలు ధరిస్తే ఉష్ణ తాపం నుండి ఉపశమనం లభిస్తుంది. శారీరక తాపం తగ్గుతుంది. చిన్నపిల్లలకు మీరు ఉండే ఇంటి ఉష్ణోగ్రత తీవ్రతను బట్టి తడి గుడ్డతో తుడిచి బట్టలు మార్చండి. ఎవరైనా సరే ముదురు రంగు దుస్తులు వేయకపోవడం ఉత్తమం. ముఖ్యంగా సాటి జీవులైన పశు పక్ష్యాదులకు త్రాగడానికి మీరు నివసించే చోట వాటికి నీళ్ళను ఏర్పాటు చేయండి. బాటసారులు ఎవరైనా సరే వాళ్ళు అడగక పోయిన వాళ్ళ దాహాన్ని తీర్చేందుకు వారికి త్రాగడానికి చల్లటి నీళ్ళను అందివ్వండి, మీకున్న గ్రహభాదలు నివారణకు మార్గమై కొంత ఉపశమనం లభిస్తుంది. వర్షాకాలం, శీతాకాలం ఎలాగైనా గడిపేయొచ్చు కానీ ఎండాకాలంలో వేడిని, ఉక్కబోతను తట్టుకోవడం చాలా కష్టం. గత కొన్నేళ్లుగా వేసవి దెబ్బ మామూలుగా ఉండటం లేదు. ఉపరితల ఆవర్తనాల పుణ్యమా అని ఈ ఏడాది మాత్రం వేసవి నుంచి జాగ్రత్తగా గట్టెక్కేశాం. మేలో ఎండలు ఉంటాయి కానీ ఈ నెలలో సగ భాగం వర్షాలతో గడిచిపోయింది. అందరికీ వరుణుడు రిలీఫ్ ఇచ్చినా రైతన్నలకు మాత్రం గోస మిగిల్చాడు. అదే బాధాకరం

నిరంతరంగా ఎదుగుతున్న భారత్

–సామాజిక మాధ్యమం X వేదికగా మంత్రి సత్యకుమార్ యాదవ్ ట్వీట్

అమరావతి, నేటి పత్రిక ప్రజావార్త : భారత దేశం నేడు జపాన్‌ను అధిగమించి ప్రపంచంలో నాలుగవ శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థగా నిలిచిందన్న అధికారిక ప్రకటనపై వైద్య,ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ హర్షాన్ని వెలిబుచ్చారు. ఇదే క్రమంలో త్వరలో జర్మనీని కూడా అధిగమించి ప్రపంచంలో అతి పెద్ద మూడవ ఆర్థిక శక్తిగా నిలబడుతుందన్న విశ్వాసాన్ని మంత్రి వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ ప్రధానిగా బాధ్యతల్ని స్వీకరించినప్పుడు ప్రపంచంలో 11వ స్థానంలో ఉన్న మన దేశ ఆర్థిక వ్యవస్థ ఈ విధంగా నిరంతరం ప్రగతి మార్గంలో పయనించడానికి ప్రధాని మోడీ నాయకత్వంలో స్పష్టమైన లక్ష్యంతో నిరంతరం "టీమ్ ఇండియా" చేసిన కృషే కారణమని మంత్రి వ్యాఖ్యానించారు. ఈ తరుణంలో X వేదికగా మంత్రి స్పందిస్తూ...2047 నాటికి ప్రపంచంలో అతిపెద్ద లేదా రెండవ స్థానానికి భారత్ ఎదగడం ఖాయమని, ఆ దిశగా దేశ ప్రజలంతా ఉమ్మడిగా కృషి చేసి "వికసిత భారతావని" ఆవిష్కారానికి నడుం బిగించాలని మంత్రి పిలుపునిచ్చారు. విజయవంతమవుతున్న ఈ ప్రయాణానికి దిశ,నిర్దేశాలు చూపుతున్న ప్రధాని మోడీకి మంత్రి సత్యకుమార్ యాదవ్ ధన్యవాదాలు తెలిపారు.

ముఖ్యమంత్రి నూతన సొంతింటి గృహ ప్రవేశం నకు హాజరైన అశేష ప్రజానీకం

ఆత్మీయంగా,అభిమానం గా ప్రతి ఒక్కరిని పలకరిస్తూ అభివాదం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి దంపతులు

కుప్పం, నేటి పత్రిక ప్రజావార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం నియోజక వర్గం శాంతిపురం మండలం కడపల్లి పంచాయతీ శివ పురం వద్ద నూతనంగా నిర్మించిన సొంతింటి గృహప్రవేశానికి కుప్పం నియోజక వర్గం నలు మూలల నుండి అశేష ప్రజానీకం హాజరై వారి అభిమానాన్ని చాటు కున్నారు. కుప్పం ముద్దుబిడ్డ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి,వీరి తనయుడు మరియు మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ వీరి నారా బ్రాహ్మణి లతో కలసి అంగరంగ వైభవంగా నూతన సొంతింటి గృహ ప్రవేశాన్ని కార్య క్రమాన్ని నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి అనుగ్రహం తో వేద పండితులచే హెూమం నిర్వహించి శాస్త్రోక్తంగా ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి దంపతులు, నారా లోకేష్ దంపతులునిర్వహించారు. ఈ నూతన సొంతింటి గృహప్రవేశ కార్యక్రమానికి కుప్పం నియోజకవర్గం ప్రజలను ప్రత్యేకంగా ఆహ్వానించడం జరిగింది..

ముఖ్యమంత్రి దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన అశేష ప్రజానీకం.. ముఖ్యమంత్రి కుటుంబం ఆహ్వానం మేరకు ప్రతి ఒక్కరూ వారి వారి కుటుంబ సభ్యులతో కలిసి వారింటి గృహప్రవేశంగా భావించి వచ్చి ముఖ్య మంత్రి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి దంపతులు ఆత్మీయంగా ప్రతి ఒక్కరిని పలకరిస్తూ అభిమానంగామాట్లాడుతూ వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి దంపతులు స్వయాన అంత అభిమానం చూపడంతో గృహప్రవేశానికి వచ్చిన ఆశేష ప్రజానీకం సంతోషం వ్యక్తం చేశారు..వచ్చిన అశేష ప్రజానీకం ముఖ్యమంత్రి దంపతులతో ఫోటోలు దిగడం మరపురాని జ్ఞాపకంగా వారి హృదయాలలో నిలుపుకున్నారు. ప్రజలు ప్రస్తావించిన సమస్యలనుపరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, కడా పిడి వికాస్ మర్మత్, డి.ఎఫ్.ఓ భరణి,లను ముఖ్యమంత్రి ఆదేశించారు. ముఖ్యమంత్రి గారి నూతన సొంతింటి వద్ద భద్రతా ఏర్పాట్లు ను అనంతపురం రేంజ్ డిఐజి షిమోషి,జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు పర్యవేక్షించారు.. యువ కిరణం, ముఖ్యమంత్రి తనయుడు, రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ తో సెల్ఫీలు దిగేందుకు క్యూ కట్టిన యువత, మహిళలు.. నూతన సొంతింటి గృహప్రవేశానికి వచ్చిన అశేష ప్రజానీకం లో ఎక్కువ భాగం మహిళలు ముఖ్యమంత్రి దంపతులకు అభివాదం చేసినప్పటికీ ఫోటోలు దిగినప్పటికీ యువకిరణం ముఖ్యమంత్రి తనయుడు నారా లోకేష్ తో సెల్ఫీలు దిగేందుకు పోటీ పడ్డారు. వారి అభిమానాన్ని తెలుసుకున్న యువనేత వారి సెల్ ఫోన్ లో సెల్ఫీలు తీసి ఇవ్వడం యువతకు, మహిళలకు మరింత ఆనందాన్ని కల్పించింది. ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ముఖ్యమంత్రి సొంత ఇంటి గృహప్రవేశ ఏర్పాట్లను దగ్గరుండి పరిశీలించారు. ముఖ్యమంత్రి నూతన సొంత గృహ ప్రవేశ కార్యక్రమానికి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, పలమనేరు,చిత్తూరు, పూతలపట్టు,నగరి, చంద్రగిరి,తిరుపతి శాసన సభ్యులు ఎన్.అమర నాథ్ రెడ్డి,గురజాల జగన్మోహన్, కే.మురళీ మోహన్,గాలి బాను ప్రకాష్, పులివర్తి నాని,ఆరణి శ్రీనివాసులు, చుడా చైర్ పర్సన్ కటారి హేమలత,రాష్ట్ర ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, మాజీ ఎమ్మెల్సీ,ఎం ఎల్ ఏ లు దొరబాబు, గౌనివాని శ్రీనివాసులు,సీకే బాబు, నాయకులు డాక్టర్ సురేష్ బాబు,రాజ్ కుమార్, శ్రీధర్ వర్మ, ప్రజా ప్రతి నిధులు,పెద్ద ఎత్తున కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ప్రసాదాలను అందజేసిన ఆలయ ఈఓ వేద పండితులు.. ముఖ్యమంత్రి గారి సొంత ఇంటి గృహప్రవేశం ఉన్న పురస్కరించుకొని శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి వారి ప్రసాదాలను పూతలపట్టు శాసన సభ్యులు కే.మురళి మోహన్,ఆలయ ఈవో పెంచల కిషోర్, వేద పండితులు ముఖ్యమంత్రి గారికి అందజేశారు. అనంతరం వేదపండితులు ఆశీర్వాదం చేశారు. కుప్పం శ్రీ ప్రసన్న తిరుపతి గంగమాంబ అమ్మవారి ఫోటోను ముఖ్యమంత్రి దంపతులకు బహుకరించిన ఆలయ చైర్మన్, నూతన సొంత ఇంటి గృహప్రవేశం అనంతరం ప్రజలను కలుస్తున్న ముఖ్యమంత్రి దంపతులకు కుప్పం శ్రీ ప్రసన్న తిరుపతి గంగమాంబ అమ్మవారి ఫోటోను ఆలయ చైర్మన్ రవిచంద్రబాబు ఆలయ కమిటీ సభ్యులు అందజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దంపతులు నూతన సొంతింటిలో రాత్రికి బస చేయనున్నారు.

తపాలా శాఖా NPCI ఖాతాల ద్వారా ప్రభుత్వ పథకాలు

విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త : సంక్షేమ పథకాల నగదు బదిలీ కోసం ఆధార్ కు బ్యాంక్ అకౌంట్‌ను అనుసంధానం మరియు NPCI లింకేజ్ చేయుట తప్పనిసరి అని అందుకు కావాల్సిన చర్యలు తీసుకోవాలని పోస్టల్ డిపార్ట్మెంట్ కు GSWS డిపార్టుమెంటు వారు లిఖిత పూర్వక సందేశం ఇచ్చినట్టు సీనియర్ సూపరింటిండెంట్ ఆఫ్ పోస్టాఫిసెస్, విజయవాడ డివిజన్ ఎమ్.నరసింహ స్వామి విలేకరులకు తెలియజేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించ దలచిన సంక్షేమ పథకాలు "తల్లికి వందనం మరియు అన్నదాత సుఖీభవ' వంటి పథకాల నగదు నేరుగా బ్యాంక్ ఖాతాకు జమ చేయుటకు NPCI mapper లో ఆధార్‌కు బ్యాంక్ అకౌంట్ మ్యాపింగ్ చేయాల్సి ఉంటుంది. అయితే మన రాష్ట్రంలో సుమారు 51 లక్షల మందికి వారి బ్యాంక్ అకౌంట్ కు ఆధార్ సీడింగ్ లేని కారణంగా గత సంవత్సరంలోనే GSWS స్పెషల్ డ్రైవ్ నిర్వహించి కొంత పురోగతి సాధించిన విషయం తెలిసిందే. అయితే లబ్ధిదారుల్లో చాలా మందికి ఆధార్ అనుసంధానం కాలేదు అని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో పోస్టల్ డిపార్ట్మెంట్ ను సచివాలయ యంత్రాంగం మరియు రాష్ట్ర ప్రభుత్వ అధికారుల సమన్వయంతో జూన్ 5వ తేదీ లోగా అందరికీ ఆధార్ సీడింగ్ తో పాటు NPCI లింకేజ్ చేస్తూ ఖాతాలను ఓపెన్ చేయడం ద్వారా సంక్షేమ పథక ఫలితాలు ఇబ్బందులు లేకుండా అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు.ఆధార్ సీడింగ్ జరిగిన IPPB ఖాతాలో జమ కాబడిన పథకాల నగదు ను ఏ పోస్టాఫీసులో అయినా తీసుకునే సదుపాయంతో పాటు ఫోన్ పే గూగుల్ పేకు లింక్ చేసుకుని ఆన్లైన్ ట్రాన్సాక్షన్స్ NEFT,IMPS, UPI కూడా చేసుకునే సౌకర్యం కలదు అని తెలియచేశారు. కావున ఆధార్ సీడింగ్(NPCI మ్యాపింగ్) కానీ వారు వెంటనే తమ దగ్గరలోని పోస్టాఫీసు ను సంప్రదించి రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలకు సిద్ధంగా IPPB అకౌంట్ కు ఆధార్ సీడింగ్ చేసుకోగలరు.

ఎక్కడకు రమ్మన్నా వస్తా: కూటమి ప్రభుత్వానికి రోజా సవాల్

డెస్క్, నేటి పత్రిక ప్రజావార్త : ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వంపై మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు రోజా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు మేలు చేసే పథకాలను నిలిపివేశారని, రాష్ట్రంలో అప్పులు, అక్రమాలు, అరాచకాలు పెరిగిపోయాయని ఆమె ఆరోపించారు. ఎన్నికలకు ముందు ఎన్నో హామీలు గుప్పించి, ఇప్పుడు వాటిని నెరవేర్చకుండా చేతులెత్తేశారని ప్రభుత్వంపై ఆమె మండిపడ్డారు. మహానాడును ఉద్దేశించి కూడా రోజా ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తామని మహానాడులో ఒక తీర్మానం చేయగలరా? అంటూ ఆమె సవాల్ విసిరారు. ఈ విషయంపై చర్చించేందుకు మంగళగిరి, కుప్పం, పిఠాపురం, హిందూపురం.. ఇలా ఎక్కడికి రమ్మన్నా తాను వస్తానని రోజా సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకునే దమ్ము, ధైర్యం ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉందా? అని నిలదీశారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చింది అక్రమాలు, అప్పులు, అరాచకాలు చేయడానికేనని మాజీ మంత్రి రోజా తీవ్రంగా విరుచుకుపడ్డారు.

తెలంగాణ వార్తలు

కేబినెట్ విస్తరణకు ముహూర్తం ఖరారు.. ఢిల్లీలోనే రేవంత్‌రెడ్డి

తెలంగాణ, నేటి పత్రిక ప్రజావార్త : తెలంగాణ కేబినెట్ విస్తరణకు సమయం ఆసన్నమైంది. మంత్రివర్గంలోకి ఎవరిని తీసుకోవాలనే దానిపై తుది నిర్ణయం తీసుకొనేందుకు అందుబాటులో ఉండాలంటూ అధిష్ఠానం పెద్దల నుంచి రేవంత్‌రెడ్డికి సమాచారం అందింది. ఢిల్లీ పర్యటనలో ఉన్న రేవంత్ హైదరాబాద్ తిరిగి చేరుకోవాల్సి ఉండగా, అధిష్ఠానం సూచన మేరకు హస్తినలోనే ఉండిపోయారు. పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ, అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో రేవంత్‌రెడ్డి నేడు భేటీ కానున్నారు. గత రాత్రి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో రేవంత్‌రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రివర్గ విస్తరణ, పీసీసీ కార్యవర్గంపై కసరత్తు చేసినట్టు తెలిసింది. సామాజికవర్గం, జిల్లాల వారీగా పేర్లను ఎంపిక చేసినట్టు తెలిసింది. అలాగే, ఎమ్మెల్యేల నుంచి తనకు వచ్చిన వినతులను వేణుగోపాల్ ముందు రేవంత్ పెట్టినట్టు సమాచారం. వీటన్నింటిపై చర్చించి ప్రాథమికంగా మరోసారి పేర్లను ఖరారు చేశారని, అయితే, వీటికి ఖర్గే, రాహుల్ ఆమోదం తప్పనిసరి కావడంతో వారితో భేటీ అయ్యాక మంత్రివర్గంలోని పేర్లను అధికారికంగా ప్రకటిస్తారని తెలిసింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఇప్పటి వరకు మంత్రివర్గ విస్తరణ జరగలేదు. దీంతో పలువురు ఎమ్మెల్యేలు పదవుల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం కేబినెట్‌లో ఆరు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. ప్రస్తుత కేబినెట్‌లో ఆదిలాబాద్, నిజామాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు ప్రాతినిధ్యం లేదు. మంత్రివర్గ విస్తరణలో ఈ జిల్లాలకు ప్రాతినిధ్యం లభించే అవకాశం ఉంది.

బీజేపీ, కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు..

తెలంగాణ, నేటి పత్రిక ప్రజావార్త : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రకటించిన అభయహస్తం మేనిఫెస్టో ఈ శతాబ్దంలోనే అతిపెద్ద మోసమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. పార్టీని వీడి వెళ్ళిన పది మంది శాసనసభ్యులకు కర్రు కాల్చి వాత పెట్టాలని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. గద్వాల నియోజకవర్గానికి చెందిన కొందరు బీజేపీ, కాంగ్రెస్ పార్టీల కార్యకర్తలు నేడు హైదరాబాద్‌లో కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ విధానం "నిందలు, దండాలు, చందాలు" అన్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలను ఎదుర్కోవడానికి భయపడుతోందని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జూన్ నెలలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపడతామని, బూత్ స్థాయి నుంచి కమిటీలను ఏర్పాటు చేస్తామని ఆయన వివరించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందని, భవిష్యత్తులో బీఆర్ఎస్‌కు ప్రజల మద్దతు లభిస్తుందని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల తీరును ఆయన తప్పుబట్టారు.

రాహుల్ గాంధీతో మహేశ్ కుమార్ గౌడ్ భేటీ

తెలంగాణ, నేటి పత్రిక ప్రజావార్త : టీపీసీసీ నూతన కార్యవర్గాన్ని రాబోయే ఒకటి రెండు రోజుల్లో ప్రకటించనున్నట్లు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని కలిశారు. ఈ భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పలు విషయాలను పంచుకున్నారు. మహేశ్‌కుమార్ గౌడ్ తన అర్ధాంగితో కలిసి రాహుల్ గాంధీతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర కేబినెట్‌లో బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని తాను రాహుల్ గాంధీని కోరినట్లు తెలిపారు. రాహుల్ గాంధీ సానుకూలంగా స్పందించారని, కేబినెట్ కూర్పు విషయంలో త్వరలోనే సరైన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. రాష్ట్రానికి సంబంధించిన అనేక రాజకీయ, అభివృద్ధి అంశాలపై తాము చర్చించినట్లు మహేశ్‌కుమార్ గౌడ్ వివరించారు. పార్టీ సంస్థాగత నిర్మాణం, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలు, అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న 'జై బాపు – జై భీమ్' వంటి కార్యక్రమాల గురించి కూడా రాహుల్ గాంధీకి విష్కరించినట్లు ఆయన తెలియజేశారు.

ఆపరేషన్ సిందూర్: పాక్‌పై భారత 'ఆపరేషన్' దాడుల చిత్రాలు విడుదల

డెస్క్, నేటి పత్రిక ప్రజావార్త : పాకిస్థాన్, పీఓకేలోని ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'కు సంబంధించిన కీలక వివరాలను భారత సైన్యం ఒక బుక్‌లెట్ రూపంలో విడుదల చేసింది. మే 7వ తేదీన జరిగిన ఈ దాడుల సమయంలో ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, నేవీ చీఫ్ అడ్మిరల్ డీకే త్రిపాఠి, వైమానిక దళ చీఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్‌లతో పాటు ఒక సీనియర్ ఆర్మీ అధికారి 'ఆపరేషన్స్ రూమ్'లో ఉండి పరిస్థితిని పర్యవేక్షిస్తున్న రెండు కొత్త చిత్రాలను ఈ బుక్‌లెట్‌లో పొందుపరిచారు. ఈ చిత్రాలలో ఒకటి, మే 7వ తేదీ తెల్లవారుజామున 1:05 గంటలకు ఆపరేషన్ సిందూర్ ప్రారంభమైనప్పుడు జనరల్ ద్వివేది, మరో సీనియర్ అధికారి ఒక స్క్రీన్‌ను పరిశీలిస్తున్నట్లు చూపుతోంది. డ్రోన్ ఫుటేజ్, శాటిలైట్ చిత్రాల ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం అందుకుంటూ వారు ఆపరేషన్‌ను పర్యవేక్షించారు. ఈ ఆపరేషన్‌లో భారత యుద్ధ విమానాలు కచ్చితత్వంతో కూడిన బాంబులు, స్కాల్ప్ క్రూయిజ్ క్షిపణులు, డ్రోన్ల సహాయంతో తొమ్మిది ఉగ్రవాద లక్ష్యాలపై దాడులు చేసి, వందమందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టాయి.

వంద గంటల క్షిపణి, డ్రోన్ల యుద్ధం.. భారత్ జరిపిన ఈ దాడుల అనంతరం, పాకిస్థాన్ పూంచ్, రాజౌరీతో పాటు జమ్ముకశ్మీర్‌లోని ఇతర ప్రాంతాలపై కాల్పులు, ఫిరంగి దాడులు ప్రారంభించింది. ఆ తర్వాత మూడు రోజుల పాటు భారత సైనిక స్థావరాలు, నగరాలపై అనేక డ్రోన్, క్షిపణి దాడులకు పాల్పడింది. అయితే, భారత్ బహుళ అంచెల గగనతల రక్షణ వ్యవస్థ పాకిస్థాన్ దాడుల నుంచి నగరాలను, సైనిక మౌలిక సదుపాయాలను సమర్థవంతంగా కాపాడింది. ఈ బహుళ అంచెల గగనతల రక్షణ వ్యవస్థలో, కౌంటర్ అన్?మాన్డ్ ఏరియల్ సిస్టమ్స్ (సి–యుఏఎస్), ఎల్–70, జెడ్ఎస్‌యు 23 షిల్కా వంటి విమాన విధ్వంసక తుపాకులు, మ్యాన్ పోర్టబుల్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్ (మ్యాన్?ప్యాడ్స్) వంటివి అతి తక్కువ పరిధిలోని డ్రోన్ల వంటి వైమానిక లక్ష్యాలను ఛేదించడానికి అంతర్గత రక్షణ వలయంగా పనిచేశాయి. దీని తర్వాత, నిర్దిష్ట ప్రాంతాన్ని లేదా ఆస్తిని రక్షించే పాయింట్ డిఫెన్స్ సిస్టమ్స్, స్పైడర్, పెచోరా, ఓఎస్ఏ–ఏకే వంటి తక్కువ శ్రేణి భూతలం నుంచి గగనతలంలోకి ప్రయోగించే క్షిపణులు (శ్యామ్స్) రెండో వలయంగా ఉన్నాయి. ఆకాశ్, ఇండో–ఇజ్రాయెల్ ఎంఆర్‌శ్యామ్ వంటి మధ్యశ్రేణి శ్యామ్స్ మూడో వలయంగా, ఎస్–400 వంటి దీర్ఘశ్రేణి శ్యామ్స్, యుద్ధ విమానాలు బాహ్య వలయంగా ఉండి ప్రాంత రక్షణను చేపట్టాయి.

కొత్త టోల్ పాలసీ తీసుకువస్తున్న కేంద్రం



ఢిల్లీ, నేటి పత్రిక ప్రజావార్త : జాతీయ రహదారులపై తరచూ ప్రయాణాలు చేస్తూ టోల్ ట్యాక్స్, ఫాస్ట్ ట్యాగ్ రీఛార్జ్‌లతో ఇబ్బందులు పడే వాహనదారులకు కేంద్రం శుభవార్త తెలిపింది. తరచుగా జాతీయ రహదారులపై ప్రయాణించే వాహనాలకు టోల్ ప్లాజాల వద్ద ఖర్చు తగ్గించేందుకు ఫాస్ట్ ట్యాగ్ పాస్ విధానాన్ని ప్రవేశపెట్టేందుకు కేంద్రం సిద్ధమవుతోంది. తాజా ప్రతిపాదనలో భాగంగా, వాహనదారులు త్వరలో రూ.3 వేల వార్షిక రుసుము చెల్లించే అవకాశం రావచ్చు. తద్వారా వారు ఏడాది పొడవునా జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలు, రాష్ట్ర ఎక్స్‌ప్రెస్‌వేలపై స్వేచ్ఛగా, పరిమితులు లేకుండా ప్రయాణించవచ్చు. కొత్తగా తీసుకురానున్న ఈ పథకంలో రెండు చెల్లింపు విధానాలను తీసుకురాబోతున్నారు. ఇందులో మొదటిది వార్షిక పాస్. దీనికి ప్రతి సంవత్సరం రూ.3 వేల ఫ్లాట్ పేమెంట్ చెల్లించాల్సి ఉంటుంది. ఇది వినియోగదారులకు టోల్ రోడ్లపై అపరిమిత ప్రయాణాన్ని అందిస్తుంది. రెండవది దూరాన్ని బట్టి పాస్ తీసుకునే సౌకర్యం. ఈ పథకం కింద వాహనదారులు వంద కిలోమీటర్లకు రూ.50లు నిర్ణీత నగదు చెల్లిస్తారు. దీనికి అదనపు ధ్రువపత్రాలు కూడా ఏమీ అవసరం లేదు.

హ్యాండ్లూమ్ అండ్ టెక్స్‌టైల్స్ టెక్నాలజీ డిప్లమా కోర్సుల్లో ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానం

మచిలీపట్నం, నేటి పత్రిక ప్రజావార్త : తిరుపతి జిల్లా, వెంకటగిరిలోగల ఎస్ పీ కే యం ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ నందు 53 సీట్లకు, తమిళనాడులోని సేలం నందు 12 సీట్లకు, కర్ణాటకలోని గడగ్ నందు 4 సీట్లకు మూడు సంవత్సరముల హ్యాండ్లూమ్ అండ్ టెక్స్ టైల్స్ టెక్నాలజీ డిప్లమా కోర్సుల్లో ప్రవేశం కొరకు దరఖాస్తులను వచ్చే జూన్ నెల 1వ తేదీ వరకు ఆహ్వానిస్తున్నట్లు ఆ ఇన్స్టిట్యూట్ ఓ. ఎస్. డి ఎస్ గిరిధర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు పదవ తరగతి లేదా తత్సమాన మైన పరీక్షల్లో ఉత్తీర్ణత పొంది ఉండాలని, జూలై నెల 1 తేదీ నాటికి బీసీ, జనరల్ కేటగిరి లకు 15 నుండి 23 సంవత్సరాలు మధ్య వయస్సు ఉండాలని, షెడ్యూల్ కులాలు షెడ్యూల్ తెగల వారికి 25 సంవత్సరాల వరకు వయస్సు కలిగి ఉండాలన్నారు. లెటర్ ఎంట్రీ క్రింద మూడు సంవత్సరాల డి హెచ్ టిటి కోర్సు నందు, ఇంటర్మీడియట్ ఎంపీసీ, ఇంటర్మీడియట్ ఒకేషనల్(టెక్స్ టైల్స్), ఐటిఐ(2 సంవత్సరములు) కోర్సులందు ఉత్తీర్ణులైన అభ్యర్థులకు నేరుగా డి హెచ్ టి టి రెండవ సంవత్సరం నందు ప్రవేశముల కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. ప్రతి సంవత్సరం మే, జూన్ మాసాలలో దరఖాస్తులు, ప్రవేశాలు ఉంటాయన్నారు. ఇతర వివరములు దరఖాస్తులు పొందుట కొరకు %ఎఇఎ. అఅఖ్ఖ్జఫ్రతీ.ఎశీఎ% వెబ్సైట్ చూడాలని తెలిపారు

'ఆపరేషన్ సిందూర్' పాకిస్తాన్ మరియు ఉగ్రవాదం మధ్య సంబంధాన్ని బయటపెట్టింది

: హోంమంత్రి అమిత్ షా

విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త : కేంద్ర హోం మంత్రి మరియు సహకార మంత్రి అమిత్ షా 18వ BSF ఇన్వెస్టిచర్ వేడుక మరియు ప్రతిష్టాత్మక రుస్తంజీ స్మారక ఉపన్యాసానికి హాజరయ్యారు, ఇది కేవలం ఒక ఉత్సవ ఉనికి కంటే ఎక్కువ, ఇది దేశం యొక్క భద్రతా స్పృహ యొక్క అద్భుతమైన ప్రకటనగా మారింది. ఇది సాధారణ ప్రదర్శన కాదు, విధానాన్ని ఖచ్చితమైన వ్యూహంగా మార్చే దార్శనిక వ్యూహకర్త, ఉక్కు సంకల్పం యొక్క రాజనీతిజ్ఞుడి రాక. భారతదేశ భద్రతా నిర్మాత అమిత్ షా, భారతదేశం ఇకపై కేవలం స్పందించడం లేదని, ప్రతీకారం తీర్చుకుంటుందని నిస్సందేహంగా స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాకిస్తాన్ తన ఉగ్రవాద సహకారాన్ని బయటపెడుతూ, షా ఇలా అన్నారు, "హత్యకు గురైన ఉగ్రవాదుల శవపేటికలను మోసుకెళ్తున్న పాకిస్తాన్ సైనిక అధికారుల ఉనికి అత్యంత స్పష్టమైన రుజువు, పాకిస్తాన్ ఇకపై కేవలం ఉగ్రవాద సానుభూతిపరుడు కాదు, అది దాని రక్షకుడు. ఆపరేషన్ సిందూర్ పాకిస్తాన్ మరియు ఉగ్రవాదం మధ్య లోతుగా పాతుకుపోయిన సంబంధాన్ని బయటపెట్టింది. దశాబ్దాలుగా, భారతదేశం పాకిస్తాన్ ప్రాయోజిత ఉగ్రవాదాన్ని ఎదుర్కొంది, అనేక సంఘటనలకు సమాధానం ఇవ్వబడలేదు. కానీ 2014లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాకతో అది మారిపోయింది.

అప్పటి నుండి, భారతదేశం తగిన ప్రతిస్పందనలను అందించింది, ఉరి తర్వాత సర్జికల్ దాడులు, పుల్వామా తర్వాత వైమానిక దాడులు మరియు ఇప్పుడు, పహల్గామ్ దాడికి ప్రతిస్పందనగా ఆపరేషన్ సిందూర్. ఇవి వివిక్త ప్రతిస్పందనలు కావు, కానీ దృఢ సంకల్పంతో మరియు ఉద్దేశ్యంతో పనిచేసే కొత్త భారతదేశం యొక్క ధృవీకరణలు." మే 8న ప్రారంభించబడిన ఆపరేషన్ సిందూర్, ఉగ్రవాద మౌలిక సదుపాయాలను మాత్రమే లక్ష్యంగా చేసుకుని శత్రు భూభాగం లోపల ఉన్న తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను నాశనం చేసింది. ఇది ప్రధాని మోడీ యొక్క అచంచలమైన రాజకీయ సంకల్పం, భారతదేశ నిఘా యంత్రాంగం యొక్క ఖచ్చితత్వం మరియు మన సాయుధ దళాల ప్రాణాంతక బలానికి శక్తివంతమైన ప్రదర్శన. సాహసోపేతమైన చర్యలో, మన దళాలు 100 కిలోమీటర్లు లోపలికి చొచ్చుకుపోయి పాకిస్తాన్‌కు అద్దం పట్టాయి. BSF సిబ్బంది కూడా ముందు వరుసలో దృఢంగా నిలిచారు, ఒక్క అంగుళం కూడా వెనక్కి తగ్గకుండా, బాంబులతో బుల్లెట్లకు సమాధానం ఇచ్చారు. మోడీ యుగంలో, భారతదేశం తన సొంత భద్రతా సిద్ధాంతాన్ని రూపొందిస్తోందనడానికి ఇది స్పష్టమైన సంకేతం.

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో మరియు హోంమంత్రి అమిత్ షా మార్గదర్శకత్వంలో, BSF సిబ్బంది ధైర్యం మరియు అంకితభావం మన సరిహద్దులను భద్రపరచడంలో కీలకమైనవి. యుద్ధ సమయంలో లేదా శాంతి సమయంలో అయినా, BSF తన విధిని ఎప్పుడూ విస్మరించలేదు, అది ఉప-సున్నా ఉష్ణోగ్రతలలో లేదా 45°C వేడిలో అయినా, లడఖ్ ఎత్తులలో లేదా ఎడారి మైదానాలలో. BSF మరియు అన్ని పారామిలిటరీ దళాలు దేశ సరిహద్దులను రక్షించడానికి దృఢంగా కట్టుబడి ఉన్నాయి. భారతదేశం యొక్క మొదటి BSF డైరెక్టర్ జనరల్, K.F రుస్తమ్‌జీకి నివాళులు అర్పిస్తూ, 1965లో 25 బెటాలియన్ల నుండి నేడు 192 బెటాలియన్లకు దళం యొక్క అద్భుతమైన వృద్ధిని షా ప్రతిబింబించారు.

"దేశం ముందు, భద్రత ముందు" అనే తన సూత్రానికి కట్టుబడి, భారతదేశ భద్రతా నిర్మాత అమిత్ షా, దేశ భద్రతా విధానం ఇకపై బాహ్య ఒత్తిళ్ల ద్వారా నిర్దేశించబడదని నొక్కి చెప్పారు. నిర్ణయాత్మక నాయకత్వం యొక్క పతాకధారిగా, భారతదేశం 'రక్షణాత్మక భంగిమ' నుండి 'డైనమిక్ భద్రతా ప్రకటన'గా అభివృద్ధి చెందుతోందని షా తెలియజేశారు. షా విషయంలో, మాట్లాడేది కేవలం విధానం కాదు, అది చేసే ఉద్దేశ్యం. మరియు అదే ఆయనను దార్శనిక రాజనీతిజ్ఞుడిగా ప్రత్యేకంగా నిలిపింది. BSF కార్యక్రమం కేవలం సైనిక వేడుక కాదుబీ ఇది భారతదేశం యొక్క అభివృద్ధి చెందుతున్న భద్రతా తత్వానికి ప్రతిబింబం. ఈ పరివర్తన యొక్క ప్రధాన భాగంలో అమిత్ షా ఉన్నారు, అతని ఉద్దేశ్యం, తన విధానం కంటే ఎక్కువగా, భారతదేశాన్ని ముందుకు నడిపిస్తుంది.

ఎమ్మెల్యే సుజనా చౌదరిను పరామర్శించిన కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ

విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త : విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) ను కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ పరామర్శించారు. ఇటీవల లండన్ పర్యటనలో గాయపడిన సుజనా చౌదరి కుడి భుజానికి శస్త్ర చికిత్స జరగడంతో వైద్యుల సూచనల మేరకు ఆయన విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో సుజనా చౌదరిని కలిసి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. నిరంతరం ప్రజాక్షేమాన్ని కాంక్షించే సుజనా చౌదరి త్వరగా కోలుకొని ప్రజాసేవకు పునరంకితం కావాలని కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ ఆకాంక్షించారు.

సైకిల్ తొక్కిన మంత్రి సవిత

పెనుకొండ, నేటి పత్రిక ప్రజావార్త : కడపలో మంగళవారం నుంచి జరగనున్న టీడీపీ మహానాడుకు ఆ పార్టీ కార్యకర్తలతో కలిసి రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత ఆదివారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా 44 మంది తెలుగు తమ్ముళ్లు పెనుకొండ నుంచి కడపకు సైకిల్ పై ర్యాలీగా బయలుదేరారు. పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీని మంత్రి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. తెలుగు తమ్ముళ్లతో కలిసి వై జంక్షన్ వరకూ మంత్రి రెండు కిలో మీటర్ల మేర సైకిల్ తొక్కి వారిలో ఉత్తేజాన్ని నింపారు. అనంతరం మంత్రి సవిత విలేకరులతో మాట్లాడుతూ, ఈ నెల 27వ తేదీ నుంచి కడపలో మూడ్రోజుల పాటు జరిగే టీడీపీ పెద్ద పండగ మహానాడుకు నియోజక వర్గం నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు బయలు దేరారన్నారు. 44 మంది టీడీపీ కార్యకర్తలు పెనుకొండ నుంచి కడపలో నిర్వహిస్తున్న మహానాడు ప్రాంగణానికి సైకిల్ ర్యాలీగా బయలుదేరారన్నారు. చరిత్రలో నిలిచిపోయేలా కడప మహానాడును నిర్వహిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అణగారిన వర్గాల పార్టీ ఆల్ ఇండియా బహుజన్ సమాజ్ పార్టీ

కమ్మ, రెడ్ల పాలన పై ఏఐబిఎస్పి పోరాటం

నేషనల్ కోఆర్డినేటర్ గా డాక్టర్ జె. పూర్ణచంద్ర రావు మాజీ డీజీపీ

విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త : నాటి నుంచి నేటి వరకు కమ్మ రెడ్డి కులనాయకుల ఆధిపత్యమే కొనసాగు తుందని ఆల్ ఇండియా బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాప కులు డాక్టర్ జె. పూర్ణచంద్రరావు వ్యాఖ్యానించారు. ఈ ఆధిపత్య ధోరణి ఎదుర్కోవాలంటే బహుజనులందరూ ఏకం కావాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి వక్కాణించారు. కమ్మ రెడ్ల పేర్లు చెబితేనే రాష్ట్రంలో పనులు జరుగుతున్నాయనిహౌఆగ్రహం వ్యక్తం చేశారు. శాసనసభలో బహుజనులకు తగిన ప్రాధాన్యత జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బహుజన్ సమాజ్ పార్టీకిహౌరాజీనామా చేసిన ఆయన... బి. పరంజ్యోతి, లక్కే రాజారావు మాజీ ఎమ్మెల్యేలతో కలిపి ఆల్ ఇండియా బహుజన్ సమాజ్ పార్టీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెండు కులాలకు చెందిన వారే పెత్తనం చెలాయిస్తున్నారని మండిపడ్డారు.హౌరాజ్యాధికారం కోసం ఐక్యంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆదిపత్య కులాల పై అణిచివేయబడిన కులాలు చేయాల్సిన పోరాటం ఆసన్నమైందన్నారు. భవిష్యత్తు తమ పార్టీ ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం కులాల కోసం పని చేస్తుందన్నారు. అందరినీ కలుపుకోనిహౌముందుకు వెళ్తామన్నారు. ప్రజలకుహౌతమకు జరుగుతున్న అన్యాయాన్ని సమాజానికి తెలియజేసేందుకు సాంకేతికహౌహౌపరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని సూచించారు. స్థానిక సంస్థలు విద్యా ఉద్యోగాల్లో బీసీ లకు 52% రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేసారు. బీసీ సంరక్షణ చట్టం తేవాలని డిమాండ్ చేసారు. డిలిమిటేషన్ వాయిదా వేయాలని హిందీ ని రుద్దకూడదని ఏఐబిఎస్పి నేషనల్ కోఆర్డినేటర్ గోపీనాథ్ అన్నారు. ఏఐబిఎస్పి కాన్షీరాం బీఎస్పీ అని లక్నో బీఎస్పీ ని మాయావతి బీఎస్పీ అని నూతనంగా నియమించిన ఏఐబిఎస్పి ఆంధ్ర ప్రదేశ్ ప్రెసిడెంట్ మరియు మాజీ ఎంఎల్ఏ లకే రాజా రావు అన్నారు. స్టేట్ కోఆర్డినేటర్ బి పరంజ్యోతి ప్రజల సమస్యల పై అలుపెరుగని పోరాటం చేస్తామన్నారు.

విదేశాలలో ఉద్యోగ అవకాశాలు

గుంటూరు, నేటి పత్రిక ప్రజావార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గ్రీస్ దేశం నందు ఐటి మరియు టెలికం సేవల కింద విదేశాల్లో ఉద్యోగం చేయాలనుకున్న పురుష అభ్యర్థులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు గుంటూరు జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి కొండా సంజీవరావు తెలియజేశారు. కావున విదేశాల్లో ఉద్యోగ చేయాలని ఆసక్తి ఉన్న యువకులు ఈ క్రింద తెలియజేసిన అర్హతలను బట్టి దరఖాస్తు చేసుకోవాల్సిదిగా కోరుచున్నాము

అర్హత ప్రమాణాలు: ఉద్యోగ పాత్ర : ఐటీ & టెలికాం సేవలు, విద్య అర్హత/సర్టిఫికేషన్ : డాట్ నెట్ డెవలపర్లు & MS SQL డెవలపర్లు.

వయోపరిమితి : 35 సంవత్సరాల వరకు, అనుభవం : కనీసం 5 సంవత్సరాలు, జీతం వివరాలు: జీతం : 28.000 యూరోలు నికర/సంవత్సరానికి సుమారు (రూ.26,00,000/-), కాంట్రాక్ట్ వ్యవధి : కనీసం రెండేళ్లు, ఉద్యోగ స్థానం : కంపెనీ ప్రధాన కార్యాలయం కల్లిథియా, ఎంపిక ప్రక్రియ : ఇంగ్లీష్ ప్రావీణ్యత పరీక్ష & సాంకేతిక పరిజ్ఞానం నైపుణ్యాల అంచనా.

ప్రయోజనాలు: పని దినాలు : సోమవారం నుండి శుక్రవారం వరకు, సెలవు ప్రయోజనాలు : సంవత్సరానికి 20 రోజులు, కాంట్రాక్ట్ తర్వాత ఉద్యోగ అవకాశం : కాంట్రాక్ట్ పునరుద్ధరణ ఎంపికలు., సామాజిక భద్రత మరియు బీమా మొదలైనవి : అందించబడ్డాయి, వసతి : ప్రాంగణానికి దగ్గరగా ఉన్న 2 బెడ్‌రూమ్‌ల షేర్డ్ ఫ్లాట్‌లో అందించబడింది. అభ్యర్థులు చెల్లించాల్సిన ఛార్జీలు: గమ్యస్థాన దేశంలో ఆహారం & రవాణా, వైద్య పరీక్ష తప్పనిసరి, వీసా మరియు విమాన ఛార్జీలు, ఉత్సాహవంతులైన అభ్యర్థులు జూన్ 10వ తేదీలోగా %https://naipunyam.ap.gov.in/user-registration?pageRprogram-registration లింక్ నందు రిజిస్ట్రేషన్ చేసుకోగలరు మరియు మీ సివిని skillinternational@apssdc.in కు షేర్ చేయండి. మరిన్ని వివరముల కొరకు 9988853335, 8712655686, 8790118349, 8790117279, మరియు GVS Saikumar (8074597926) నెంబర్లు నందు సంప్రదించగలరు.

గుంటూరు పార్లమెంట్ అబ్జర్వర్ గా నియమించినందుకు కృతజ్ఞతలు : పోతిన వెంకట మహేష్

విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త : గుంటూరు పార్లమెంట్ అబ్జర్వర్ గా నన్ను నియమించినందుకు వైఎస్ఆర్సిపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. నాకు సహకరించిన పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి కి , ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల కోఆర్డినేటర్ రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి కి ,మరియు రాజ్యసభ సభ్యులు అయోధ్య రామిరెడ్డి కి నా హృదయపూర్వక నమస్కారాలు మరియు కృతజ్ఞతలు. రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి మరొక మారు ముఖ్యమంత్రి పీఠం అధిరోహించేలా గుంటూరు పార్లమెంట్ లోని ఏడు అసెంబ్లీ స్థానాలను ఎంపీ స్థానాన్ని గెలుచుకునేలా అధ్యక్షులు అంబటి రాంబాబు తో కలిసి పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేలా పనిచేస్తాను. నన్ను జిల్లా పార్టీ అధ్యక్షులు అంబటి రాంబాబు ఒక సోదరుడిలా చూస్తూ ఒక మంచి పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు వారికి నా ప్రత్యేక ధన్యవాదములు మరియు పరిచయ కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ సమన్వయకర్తలకు ,పెద్దలకు మరియు అనుబంధ విభాగాల అధ్యక్షులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ రోజు గుంటూరు జిల్లా పార్టీ కార్యాలయం నందు నూతనంగా గుంటూరు పార్లమెంట్ పరిశీలికులు గా నియమించిన పోతిన మహేష్ ని జిల్లా పార్టీ అధ్యక్షులు అంబటి రాంబాబు మరియు ఇతర ముఖ్య నాయకులు సన్మానించారు. అనంతరం రాష్ట్ర కమిటీ సభ్యులు ,జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శులతో సమావేశం జరిగింది, ఈ సమావేశంలో పార్టీ కమిటీలు పూర్తి చేయడం మరియు జూన్ 4వ తేదీ వైఎస్ఆర్సిపి పిలుపునిచ్చిన వెన్నుపోటు దినం కార్యక్రమం పై చర్చించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, మాజీ ఎంపీ ఎమ్మెల్యే మోదుగుల వేణుగోపాల్ రెడ్డి, తెనాలి నియోజకవర్గ సమన్వయకర్త అన్నాబతుని శివకుమార్, గుంటూరు తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త నూరి ఫాతిమా, తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త వనమా బాల వజ్ర బాబు (డైమండ్ బాబు), పొన్నూరు నియోజకవర్గం సమన్వయకర్త అంబటి మురళి కృష్ణ, మంగళగిరి నియోజకవర్గం సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి మరియు రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా ప్రధాన కార్యదర్శిలు, జిల్లా అనుబంధం అధ్యక్షులు పాల్గొన్నారు.

64 వార్డులలో యోగాంధ్ర కార్యక్రమాలు

విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త : విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు నగర పరిధిలోని 64 వార్డులో స్పెషల్ ఆఫీసర్లు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులైన నారా చంద్రబాబునాయుడు గారి ఆదేశాల మేరకు యోగాంధ్ర లో భాగంగా వార్డు సచివాలయ సిబ్బంది, ప్రజలు భాగస్వామ్యంతో తమ తమ వార్డుల్లో యోగా కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా సర్కిల్ వన్ పరిధిలోని కేఎల్ రావు పార్క్, సర్కిల్ 2 పరిధిలోని బిఆర్టిఎస్ రోడ్, సర్కిల్ 3 పరిధిలోని రివర్ ఫ్రంట్ పార్క్ నందు యోగ కార్యక్రమాలు నిర్వహించి ప్రజల భాగస్వాముతో యోగాంతరను విజయవంతంగా నిర్వహించారు. ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులైన నారా చంద్రబాబునాయుడు గారి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమాల్లో ప్రజలు భారీ స్థాయిన పాల్గొని యోగాను నేర్చుకోవటమే కాకుండా వారి ఇంట్లో యోగాను నేర్పుతూ వారి కుటుంబ సభ్యులకు కూడా ఆరోగ్యంగా ఉండేటట్టు ప్రజలు చర్యలు తీసుకుంటున్నారు. కేవలం 64 వాటిలలోనే కాకుండా వెహికల్ డిపోలో కూడా డ్రైవర్లు, సిబ్బంది ఆరోగ్యంగా ఉండేందుకు ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి ఏడు గంటల వరకు యోగ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. యువతీ, యువకులు, ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ ఉన్న ప్రతి ఒక్కరూ ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు బిఆర్టిఎస్ రోడ్ లో నిర్వహించే యోగా కార్యక్రమంలో భాగస్వాములు అవ్వాలని కమిషనర్ పిలుపునిచ్చారు.

విశ్వ యోగ గురు ప్రధాని మోడీ సే యోగాంధ్ర ప్రారంభం ఆంధ్రుల అదృష్టం

-యోగ శక్తి సాధనా సమితి

విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త : ప్రపంచ ప్రజల ఆరోగ్యం గాడి తప్పి వింత పోకడలకు దారితీస్తున్న తరుణంలో భారత ప్రధాని మోడీ తన అనుభవంతో భారత వారసత్వ ఆరోగ్య సంపద యోగ ప్రపంచానికి అందించే లాగా వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ (డబ్ల్యూహెచ్ఓ)ను ఒప్పించి విశ్వవ్యాప్తం చేసినందుకు అందరూ ఆయనకి రుణపడి ఉండాలని యోగ శక్తి సాధన సమితి వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ మాకాల సత్యనారాయణ తెలిపారు. రోగాలు,రుగ్మతలు,క్యాన్సర్లు,సర్జరీలు, ట్రాన్స్ప్లాంటేషన్ మరియు అర్థంతర చావులు పెరిగిన ఈ తరుణంలో ముఖ్యంగా కరోనా సమయంలో ప్రైమ్ మినిస్టర్ నరేంద్ర మోడీ తన ఫిట్నెస్ మంత్రా తో ఇచ్చిన వీడియో ప్రపంచవ్యాప్తంగా మరణాలు తగ్గించడానికి దోహద పడిందని అలాంటి వ్యక్తి 'నభూతూ నా భవిష్యత్తు ' అని అలాంటి ఫిట్నెస్ మంత్ర గురించి అంతర్జాతీయ యోగ దినోత్సవంలో భాగంగా 21 రోజుల అవగాహన సదస్సులు దేశవ్యాప్తంగా నిర్వహించనున్నట్లు డాక్టర్ మాకాల సత్యనారాయణ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం 'యోగాంధ్ర 'ప్రజారోగ్య పథకం పేరుతో ప్రారంభించి, మోడీ తోనే ప్రారంభించాలని నిర్ణయించడం ఆంధ్రుల అదృష్టం.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చొరవ తో అద్భుత రాజధాని అమరావతి, 'యోగాంధ్ర పథకంతో దేశంలో ఖ్యాతి గడించడం చరిత్రలో నిలిచిపోతారని అలాంటి ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. యోగాంధ్ర పథకానికి యోగ శక్తి సాధన సమితి పూర్తిస్థాయి మద్దతు అందించనున్నట్లు వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ మాకాల సత్యనారాయణ తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమం నందు సంఘ కార్యదర్శి కొండవీటి సుమతి,ఎస్సా భారత్ ఉపాధ్యక్షుడు భూతపాటి ఉదయ్ కుమార్, ముంజంపల్లి శివకుమార్, సయ్యద్ అశ్రఫున్నిస, కార్యదర్శి నారగాని ప్రసాద్, అబ్దుల్ రబ్, ఫిజియో డాక్టర్ గోపి సుధ, రామరాజు, విఠల్ వగైరా తెరప్షిస్టులు పాల్గొన్నారు.

దక్షిణ భారతదేశం పట్ల కేంద్ర వివక్ష సమానత్వం కోసం దక్షిణ భారతదేశం ఏకం కావాలి

-జస్టిస్ ఫర్ సౌత్ ఇండియా మూమెంట్ పౌండర్ కరణం రాజేష్ కుమార్

విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త : దక్షిణ భారతదేశం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం యావత్ దక్షిణ భారతదేశం ఏకమై పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని జస్టిస్ ఫర్ సౌత్ ఇండియా ఉద్యమ వ్యవస్థాపకుడు డాక్టర్ కరణం రాజేష్ కుమార్ స్పష్టం చేశారు. ప్రక్రియలు దక్షిణ భారతదేశానికి 33 శాతం స్థానాలు కేటాయించా లని కోరారు. జస్టిస్ ఫర్ సౌత్ ఇండియా మూవ్మెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో విజయవాడ గాంధీనగర్ స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సుమారు 25 రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కరణం రాజేష్ కుమార్ మాట్లాడుతూ దేశంలో దక్షిణ భారతదేశ జనాభా గణనీయ స్థాయిలో తగ్గిపోయిందని, కేవలం భారతదేశం మొత్తం జనాభాలో 17% జనాభా మాత్రమే ఉందన్నారు. అందువల్ల దక్షిణ భారతదే శానికి 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతున్నామ న్నారు. 1970 సంవత్సరం లో డాక్టర్ కే ఎల్ రావు ప్రతిపాదించిన నదులు అనుసంధాన ప్రాజెక్టులు ఇప్పటివరకు ఎలాంటి ప్రగతి లేదన్నారు. నదుల అనుసం ధానంలో దక్షిణ భారత దేశాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుంది అన్నారు. గంగా, యమునా నదులకు చెందిన మిగులు జలాలను దక్షిణా భారత దేశాల నదులకు అనుసంధా నం చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత విద్యారంగం లో ఉన్నట్లుగా ఉద్యోగాల్లో కూడా ప్రాంతీయ రిజర్వేషన్ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టాలన్నారు. దేశానికి చెందిన రెండవ రాజధాని, సుప్రీంకోర్టు బెంచి దక్షిణ భారతదేశంలో కూడా ఏర్పాటు చేయాలని అన్నారు. దక్షిణ భారత రాష్ట్రాలు చెల్లిస్తున్న పన్నులు ఉత్తర భారత రాష్ట్రాలతో పోలిస్తే చాలా ఎక్కువ అని, కానీ కేంద్ర ప్రభుత్వం నుండి దక్షిణ భారతదేశానికి కేంద్రం నుంచి అందుతున్న మద్దతు చాలా తక్కువగా ఉందని, భారత దేశంలోని అన్ని రాష్ట్రాలకు సమాన ఆర్థిక విధానాలు ఉండాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కమిటీ ప్రెసిడెంట్ జి.ఎస్ ఫణి రాజును నియమించారు. అమరావతి జేఏసీ అధ్యక్షులు బాలకోటయ్య, ఏపీ కోఆర్డినేషన్ జైహింద్ పార్టీ దశరథి రామిరెడ్డి, కనకం శ్రీనివాసులు, డిఎస్ఎన్వి ప్రసాద్ 27 రాష్ట్ర పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

"కాకాణి అరెస్ట్ కూటమి కుట్ర!"... : తిరుపతి ఎంపి గురుమూర్తి

తిరుపతి, నేటి పత్రిక ప్రజావార్త : మాజీ మంత్రి, నెల్లూరు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి అరెస్టు పూర్తిగా అక్రమమని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి ఖండించారు.ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఒక ప్రణాళిక ప్రకారం కుట్రలకు తెరలేపిందన్నారు. ఆ క్రమంలోనే కాకాణి గోవర్ధన్ రెడ్డి పై అక్రమ కేసులు నమోదు చేశారని ఎంపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని పక్కనపెట్టి, తమ రాజకీయ ప్రయోజనాల కోసం "రెడ్ బుక్" రాజ్యాంగాన్ని అమలు చేస్తోందన్నారు. ఇది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే చర్యగా ఆయన అభివర్ణించారు. ప్రజల హక్కులను హరిస్తూ కూటమి ప్రభుత్వం సాగిస్తున్న దుర్మార్గ పాలన రాష్ట్రానికి పెనువిపత్తని తెలిపారు. కూటమి అక్రమాలపై ప్రశ్నించే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల గొంతు నొక్కేందుకు అధికార దుర్వినియోగం ద్వారా ప్రభుత్వం అక్రమ కేసులను నమోదు చేస్తోందని, ఇది పూర్తిగా అప్రజాస్వామికమన్నారు. మాకు, మా పార్టీకి న్యాయవ్యవస్థపై గౌరవం ఉందని అన్నారు. న్యాయస్థానాలలోనే ఈ కుట్రలపై న్యాయ పోరాటం చేస్తామని తెలిపారు.

నేడు ఘంటసాల సంగీత కళాశాలలో సాంస్కృతిక నృత్యాలు, భక్తి గీతాల పోటీలు

-శ్రీ దుర్గా అమ్మవారి విశ్వ జనని భక్తజన సంఘం

విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త : శ్రీ దుర్గా అమ్మవారి విశ్వ జననీ భక్త జన సంఘం ఆధ్వర్యంలో విజయవాడ గాంధీనగర్ స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సభ్యులు మేజర్ కౌత సుబ్రహ్మణ్య శాస్త్రి మాట్లాడుతూ సర్వ జీవులలో అంతరంగిక శక్తిగా శ్రీ దుర్గా మాత కొలువై ఉన్నదని అమ్మవారి శక్తిని అందరూ గ్రహించి పూజించ డం ద్వారా అమ్మవారి అను గ్రహాన్ని పొందవచ్చు అన్నారు. విశ్వజనని భక్త జన సంఘం ఆధ్వర్యంలో ఈనెల 25వ తేదీన ఘంటసాల సంగీత కళాశాల దుర్గాపురం లో సాయంత్రం ఐదు గంటల నుండి సాంస్కృతిక నృత్యాలు, భక్తి గీతాలాపనల పోటీలు జరుగుతాయి అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాతవాహన కళాశాల కరస్పాండెంట్ నిడుమోలు రామ సత్యనా రాయణ, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బోండా ఉమామ హేశ్వరరావు, ప్రముఖ వ్యాపార వేత్త కోగంటి సత్యనారాయణ మరియు ప్రముఖులు హాజరవుతారని పెద్ద సంఖ్యలో భక్తులు, నగర ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వ జనని భక్త జన సంఘం చైర్మన్ బయ్యపు సుబ్బారావు, డాక్టర్ ఆర్. సురేష్, బి. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్ర ప్రదేశ్ ఆర్ పి ఐ అధ్యక్షులుగా డాక్టర్ ఉప్పులేటి దేవిశ్రీప్రసాద్ ఎన్నిక

**-రాష్ట్రంలో రి